మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 110 | కర్నూలు | బుధవారం 14 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..

డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101
8333000509

# నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం



పంజాబ్, మే 13(శ్రీచక్ర) : ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన స్వయంగా మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు.మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి.. చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా.. గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు.కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు.

## కాలుష్యం పేరుతో ప్రజలకు ఉపాధి కల్పించే పరిశ్రమలను అడ్డుకోవడం సమంజసం కాదు

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు , మే 13 (శ్రీచక్ర): సంవత్సరాల క్రితం పేపర్ మిల్లు నిర్మాణం కొరకు కర్నూల్ కు రావడం జరిగిందని ×మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. అప్పట్లో కూడా కొంతమంది ప్రజాసంఘాల పేరుతో పేపర్ మిల్లును అడ్డుకోవడానికి ప్రయత్నించారన్నారు. మంగళవారం కర్నూలు లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఉపాధి కల్పించాలి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని డిమాండ్ చేసే వారే పరిశ్రమలు రాకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం. కర్నూలు జిల్లాలో ఎక్కువ ప్రాంతాల్లో నీటి కలుషితంగా ఉంటుంది. దానిని అలాగే తాగితే ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉంది..అటువంటి కలుషిత నీటిని క్లోరిన్ ట్రీట్మెంట్ ద్వారా శుద్ధిచేసి ప్రజలకు అందజేస్తున్నారు..నీటి శుద్ధికి అత్యంత చౌకైన విధానం క్లోరిన్ ట్రీట్మెంట్. అటువంటి క్లోరిన్ తయారీ పరిశ్రమను అడ్డుకునేందుకు ప్రజల్లో ఆపోహాలు పెంచేందుకు కొంతమంది పూనుకోవడం మంచి పద్ధతి కాదు. మా కంపెనీ విస్తరణలో పిటిఎఫ్ఈ తయారీలో పిఎఫ్ఓఏ ప్రమాదకరమని చెప్తున్నారు. కానీ మా కంపెనీ విస్తరణలో పీఎఫ్ఓఏ కెమికల్ కానీ దాని సంబంధిత లవణాలను కానీ వాడడం లేదు..ప్రజా సంఘాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారు వారికి ఎటువంటి అనుమానాలు ఉన్న సరైన వివరణ తీసుకుని ప్రజలకు తెలియచెప్పాలి. అనవసరంగా ప్రజలను ఆందోళనకు గురి చేస్తే పారిశ్రామిక అభివృద్ధి ఎలా జరుగుతుంది. దేశంలో పిడిఎఫ్ఈ తయారు చేసే మూడు పరిశ్రమలు ఉన్నాయి. పి టి ఎఫ్ ఇ నీ ఇళ్లలో వాడే నీటి పైప్ లైన్ల తయారీకి ప్రపంచవ్యాప్తంగా విస్తారంగా ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని ప్రాబ్లం ఇక్కడ ఎందుకు వస్తుంది అన్నది ప్రజలు గమనించాలి. పీఎఫ్ఓఏ కెమికల్ మరియు దాని సంబంధిత లవణాల వినియోగాలపై సందేహాలు వ్యక్తం చేసిన శాస్త్రవేత్తలు ఆరు నెలల లోపల నిరూపించిన తర్వాతనే పి టి ఎఫ్ ఈ ఉత్పత్తిని చేపడతామని ఆయన వివరించారు.

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

**పారిశ్రామికవేత్తలకు అనుకూల వాతావరణం రాష్ట్రంలో కల్పిస్తున్నాం ఏపీఐఐసీ కార్యాలయంలో నిర్వహించిన జీ.యంల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**



మంగళగిరి, మే 13 (శ్రీచక్ర): ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో అన్ని జిల్లాల జీ.యంలతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలకు సంబంధించిన అనుమతుల వివరాలు ఆరా తీశారు. గత 5 ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. ఆర్సెలార్ మిట్టల్, బిపిసిఎల్, ఎల్.జి ఎలక్ట్రానిక్స్, టఫే, టాటా కన్సల్టెన్సీతో పాటు అన్ని కంపెనీల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పాలసీ ఎంఎస్ఎంఈ పాలసీలను వివరించారు. పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన రాయితీల గురించి జిల్లాల వారీగా, పరిశ్రమల వారీగా చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏ జిల్లాలో పరిశ్రమలు పెడుతున్నారో అక్కడి అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి సమస్య ఉండకూడదన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్రాభివృద్ధిలో అధికారులు భాగమవ్వాలని మంత్రి చెప్పారు. పెద్ద పెద్ద కంపెనీలతో పాటు ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటవుతున్నాయన్నారు. దీని ద్వారా స్థానికంగా పెట్టుబడులు రావడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటులో జిల్లా స్థాయిలో జీ.యంల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని మంత్రి టి.జి భరత్ ఆదేశించారు.

# నేడు పదవీ విరమణ చేయనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా..

## నూతన సీజేఐగా జస్టిస్ గవాయ్

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా నేడు పదవీ విరమణ చేయనున్నారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. నేటితో ఆయన పదవీ కాలం ముగిసింది. దీంతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే.

**తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్.. :** కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

**పలు కీలక తీర్పులు..:** గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమ్రావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్



14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు.రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ6:1మెజారిటీతోతీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలుజారీచేసింది. అడవులు,వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు.

# మద్యం స్కాంలో కీలక నిందితుడు అరెస్టు..



అమరావతి:(శ్రీచక్ర) ఏపీ మద్యం కుంభకోణం కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈకేసులోకీలక నిందితుడు గోవిందప్ప బాలాజీను సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. మైసూరు కోర్టులో ట్రాన్సిట్ వారెంట్ దాఖలు చేసేందుకు సిట్ బృందాలు ప్రయత్నం చేస్తున్నాయి. గోవిందప్ప బాలాజీ భారతి సిమెంట్స్ డైరెక్టర్. కాగా సుప్రీమ్ కోర్టులో మంగళవారం గోవిందప్ప బాలాజీ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరగనుంది. ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మూడు రోజుల క్రితం విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చి విచారణకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే నిందితులు ఇంత వరకు సిట్ కార్యాలయానికి చేరుకోలేదు. ఇప్పటికే వారి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్టు నుంచి వీరికి మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.

ఈ ముగ్గురు కీలక నిందితులు.. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు.

జగన్‌కు అత్యంత సన్నిహితులు.. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగాఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

# సంపాదకీయం

## పాకిస్తాన్ ఉగ్రముద్రను దాచేందుకు అగుచాట్లు

పాకిస్తాన్ తన దేశంలో పెరుగుతున్న ఉగ్రవాదాన్ని దాచడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. కానీ, ఎంత దాచాలని ప్రయత్నిస్తున్నా.. ప్రపంచానికి దాని నిజ స్వరూపం తెలుస్తూనే ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యం అమాయక మతాధికారిగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్న ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రధాన నాయకుడు, సహాయక చర్యల ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాడు. అతని పేరు హాఫీజ్ అబ్దుల్ రవూఫ్. గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న ఓ ఫొటోలో ఉన్న వ్యక్తి ఉగ్రవాది కాదని, మత నాయకుడు అని పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యక్తి కొంతమంది పాకిస్తాన్ సైనికులతో పాటు అంత్యక్రియల ఊరేగింపులో కనిపించాడు. ఆ వ్యక్తి తన ఐడి కార్డు కూడా చూపించి తాను ఒక సాధారణ రాజకీయ కార్యకర్తనని చెప్పాడు. పాకిస్తాన్ సైన్యం ఇచ్చిన ఆ వ్యక్తి సమాచారం.. అంటే పేరు, పుట్టిన తేదీ, జాతీయ గుర్తింపు సంఖ్య కూడా అమెరికాచే ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించబడిన వ్యక్తితో పూర్తిగా సరిపోలుతున్నట్లు తేలింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ లష్కరే తోయిబా, దాని ఫ్రంట్ సంస్థల కోసం విరాళాలు సేకరిస్తున్నాడు. పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి చూపించిన ఐడి కార్డులో అతను "వెల్ఫేర్ వింగ్ ఇన్‌చార్జ్, పీఎంఎంఎల్" అని ఉంది, అంటే అతను తన కార్యకలాపాలను దాచడానికి ఒక రాజకీయ లేదా మతపరమైన సంస్థ పేరును ఉపయోగిస్తున్నాడు. పాకిస్తాన్ సైన్యం మత ప్రచారకుడిగా అభివర్ణించిన వ్యక్తి నిజానికి ఒక అంతర్జాతీయ ఉగ్రవాది. దీన్ని బట్టి పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తోందని, ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని స్పష్టమవుతోందియూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఫేస్ ఆఫ్ ది లష్కరే తోయిబాగా ఉన్నాడు. లష్కరే తోయిబా అగ్ర నాయకత్వ బృందంలో చేరిన హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ 1999 నుండి ఆ సంస్థ కోసం పనిచేస్తున్నాడు. రవూఫ్ లష్కరే ఫ్రంట్ సంస్థ ఫలాహ్-ఎ-ఇన్సానియత్ ఫౌండేషన్ అధిపతి, ఇది సహాయ చర్యల ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాల కోసం నిధులు సేకరిస్తుంది. 2008 ముంబై దాడుల తర్వాత లష్కరేపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగినప్పుడు, రవూఫ్ ఎఫ్ఐఎఫ్ పేరుతో పాకిస్తాన్‌లో నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాడు. 2009లో ఈ కార్యక్రమం నుండి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా అధిపతి హాఫీజ్ మొహమ్మద్ సయీద్ సూచనల మేరకు రవూఫ్ నేరుగా పనిచేస్తాడు. 2008లో రవూఫ్ లష్కర్ మానవతా సహాయ డైరెక్టర్‌గా నియమితులయ్యాడు. 2003లో పబ్లిక్ సర్వీస్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆగస్టు 2008లో హాఫీజ్ సయీద్ ఆదేశం మేరకు,పాకిస్తాన్‌లోని బజౌర్ ప్రాంతంలో సహాయ, నిధుల సేకరణ కార్యకలాపాలను సమీక్షించడానికి రవూఫ్ ఒక బృందానికి నాయకత్వం వహించాడు. ఇది మాత్రమే కాదు, రవూఫ్ లష్కర్ ప్రతినిధిగా కూడా ఉన్నాడు. ఆయన సంస్థ తరపున మీడియాలో, వెబ్‌సైట్‌లలో, ప్రజా వేదికలలో మాట్లాడుతున్నాడు. ఎఫ్ఐఎఫ్ ద్వారా అతను లష్కర్ కు ప్రజల మద్దతు, నిధులను సేకరించడానికి హై-ప్రొఫైల్ మీడియా ఈవెంట్లను నిర్వహిస్తాడు. డిసెంబర్ 2008లో లష్కర్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఇంటర్వ్యూలో రవూఫ్ లష్కర్, జమాత్-ఉద్-దవా సంక్షేమ కార్యకలాపాల గురించి బహిరంగంగా మాట్లాడాడు, దానిని తన సంస్థ అని పేర్కొన్నాడు. హాఫీజ్ రవూఫ్ లష్కర్ స్వచ్ఛంద విభాగం "ఇదారా-ఎ-ఖిద్మత్-ఎ-ఖల్క్" కి కూడా నాయకత్వం వహించాడు. 2007లో అతను పెషావర్‌కు వెళ్లి, వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించాడు. మే 2004లో జమాత్-ఉద్-దవా సంక్షేమ అధిపతిగా అతను ఒక వైద్య సంస్థ వార్షిక నివేదికను కూడా సమర్పించాడు. లను 2006 ఏప్రిల్‌లో ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు సంస్థలుగా అమెరికా గుర్తించింది. హాఫీజ్ సయీద్‌ను మే 2008లో ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట గా ప్రకటించారు. 2008 డిసెంబర్ లో జమాత్-ఉద్-దవాను జఔ 1267 ఆంక్షల జాబితాలో ఉంచారు. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ పై వచ్చిన ఆరోపణలు, ఉగ్రవాద సంస్థలు సేవ పేరుతో ఎలా భయాన్ని వ్యాప్తి చేస్తాయో మరోసారి నిరూపిస్తున్నాయి. మరో వైపు ఓవైపు భారత్ కొట్టే దెబ్బకు పాక్ బలగాలకు దిమ్మ తిరుగుతోంది. మరోవైపు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఏ) చేసే దాడులను సైతం పాక్ ఆర్మీ తిప్పికొట్టలేక తల పట్టుకుంటోంది. కాల్పుల విరమణ ప్రకటనతో పాక్ మోసం చేస్తుందని, పాక్ ఆర్మీ ట్రాప్‌లో పడొద్దని బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారత ప్రభుత్వానికి సూచించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ 51 కంటే ఎక్కువ ప్రదేశాలలో 71 దాడులు చేసి పాక్ బలగాలను ముప్పుతిప్పలు పెట్టింది. బలూచ్ గ్రూప్ పేరు చెబితే పాక్ బలగాలు వణికిపోతున్నాయి. పాక్ ఆర్మీ మీద గత కొన్నిరోజులుగా బలూచ్ ఆర్మీ దాడులు చేసి కొన్ని ప్రాంతాలు స్వాధీనం చేసుకుంది. ఆ ప్రాంతాలను బలూచిస్తాన్ ఆక్రమిత ప్రాంతంగా చెబుతున్నారు. దేశంలో పెను మార్పులు రానున్నాయని బిఎల్ఏ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ తమతో చేతులు కలిపినా, లేక తమకు మద్దతుగా నిలిస్తే తాము పాకిస్తాన్ ఆర్మీ భరతం పడతామని బలూచ్ ఆర్మీ కోరింది. బిఎల్ఏ గ్రూప్ విదేశీ టీమ్ అనే ఆరోపణలను ఖండించారు. తమది దేశంలోని నిర్ణయాత్మక పక్షమని పేర్కొంది. బలూచ్ ఆర్మీ ఇటీవల చేసిన దాడులలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌లు, సీక్రెట్ మీటింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. కొన్ని దాడులలో పాక్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన వీడియోలను సైతం బలూచ్ గ్రూప్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఖనిజాలను లక్ష్యంగా చేసుకుని, ఇస్లామాబాద్ ప్రాంతాన్ని తమ కంట్రోల్ లోకి తెచ్చుకునేందుకు బలూచ్ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రసంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. అందువల్ల సరిహద్దు దేశాల్లో ఉగ్రదాడులు పెరుగుతున్నాయి. వీటికి పాక్ సైన్యం బాధ్యత వహించాలి.

# ఎంపీ, ఎమ్మెల్యేలే టార్గెట్

రాజమండ్రి, మే 13, బ:ఏపీలో వైసీపీ కీలక నేతలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టిందా? వారు అవినీతికి పాల్పడుతున్నారన్న పక్కా సమాచారం కేంద్రం వద్ద ఉందా? సరైన సమయంలో వారిపై పట్టుబిగించనుందా? త్వరలో ఎన్ ఫోర్స్ మెంట్ ప్రతాపం చూపనుందా? అంటే ఢిల్లీలోని ఏపీ వర్గాల నుంచి అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీ సర్కారుకు చెందిన కొందరు పెద్దలు మనీలాండరింగ్ కు పాల్పడినట్టు ఆరోపణలు వస్తున్నాయి. వారిపై ఏ క్షణంలోనే ఈడీ దాడులు చేయవచ్చన్న టాక్ అయితే నడుస్తోంది. ప్రస్తుతానికి అంతా సైలెంట్ గా ఉన్న ఎదో జరుగుతుందన్న అనుమానాలైతే ఢిల్లీ వర్గాల్లో ఉంది. ఒక్కసారిగా రాజకీయ పరిస్థితులు మారే సూచనలైతే కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి కేంద్రం గోప్యత పాటిస్తోందని.. త్వరలో ఏదైనా జరగవచ్చని కీలక అధికారుల మధ్య అంతర్గతంగా చర్చ అయితే నడుస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్ పెరిగినట్టు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని అధికార పార్టీ పెద్దలపై కేంద్రం ఫోకస్ పెంచిందన్న వ్యాఖ్యలు అయితే వినిపిస్తున్నాయి. గోప్యత వెనుక పక్కా సమాచారం సేకరించే పనిలో ఈడీ ఉందని మాత్రం అత్యంత విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. కొద్దిరోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశమైతే ఉంది.ప్రధానంగా ఒక పార్లమెంట్ సభ్యుడి పేరు వినిపిస్తోంది. సదరు ఎంపీ లిక్కర్ వ్యాపారంలో ఆరితేరినట్టు ఆరోపణలున్నాయి. ఆయన ఢిల్లీ ప్రభుత్వంతో చేతులు కలపారని.. లిక్కర్ మాఫియాతో చేతులు కలిపి వందల కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జించారని ఆధారాలతో సహ కేంద్రం వద్ద సమాచారం ఉంది. సదరు ఎంపీ వ్యవహార శైలిపై కేంద్రం సీరియస్ గా ఉందని సైతం తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆయనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం పావులు కదుపుతున్నట్టు సమాచారం. అవినీతి కేసుల విషయంలో కేంద్రం ఇటీవల సీరియస్ గా వ్యవహరిస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వంలో ఓ కీలక మంత్రినే నేరుగా ఈడీ అదుపులోకి తీసుకున్న సందర్భాలున్నాయి. ఇటువంటి సమయంలో ఏపీలో ఆ ఎంపీ ఆగడాలు పెచ్చుమీరుతున్న దృష్ట్యా విడిచిపెట్టకూడదన్న భావనతో ప్రభుత్వం ఉంది. ఈడీకి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్టు వార్తలు వస్తున్నాయి.మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లకు పడగలెత్తిన ఐదుగురు ఎమ్మెల్యేలపై ఈడీ గురిపెట్టినట్టు తెలుస్తోంది. సదరు ఎమ్మెల్యేల వ్యాపారానికి పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా పెట్టుబడులు వచ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఐదుగురు ఎమ్మెల్యేల గురించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించే పనిలో ఈడీ ఉంది.

ఇటీవల పార్లమెంట్ లో ఏపీలో జరుగుతున్న వ్యవహారాలు చర్చకు వచ్చాయి. సముద్ర తీరంలో ఉన్న ఇసుక, ఖనిజ సంపదను సైతం అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారని టీడీపీ ఎంపీలు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టనున్నట్టు కూడా చెప్పింది. ఈ నేపథ్యంలో ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. అన్ని వివరాలు తెప్పించుకున్న ఈడీ త్వరలో వారి వ్యాపారాలపై దాడులు చేసే అవకాశముంది.మరోవైపు సినీ ప్రముఖులపై ఈడీ దాడులు చేసే అవకాశం కూడా ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. కొందరు సినీ ప్రముఖుల విషయంలో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు కూడా ఢిల్లీకి సమాచారముంది. వారి ఇతరత్రా వ్యాపారాల్లో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నట్టు కూడా ఆధారాలు సేకరించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నా.. తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలపై పట్టుబిగించేందుకు కేంద్రం ఈడీని ప్రయోగిస్తోందన్న టాక్ అయితే బయటకు వస్తోంది.

# కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ

## ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్

విజయవాడ,కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ రాస్తున్నాం. సమగ్ర విచారణ జరిపించాలి అని సిబిఐ వారిని కోరుతున్నామని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు అయన ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం లో మీడియా తో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్దేశ పూర్వకం గా కేశినేని నాని బ్యాంకు ఋణం ఎగకొట్టాడు. గత పది ఏళ్ళు ఎంపీ పదవి ని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరానికి కేశినేని నాని పాల్పడ్డాడు. ప్రజా జీవితం లో వున్నా వాళ్ళు మాట్లాడే మటలు వ్యక్తి గత వ్యాపార విషయాలు ప్రజలు గమనిస్తారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని గారు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని గారు పై బురద చల్లే కార్యక్రమం గుడ్డ కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు జాబ్ మేళాలు అన్నా కాంటీన్ లు అనేక సేవా కార్యక్రమలు చేసారని అన్నారు.ఇలాంటి వ్యక్తి పై బురద చల్లి లిక్కర్ స్కాం ను డైవర్ట్ చేస్తున్నారు. ఒక కంపెనీ పెట్టి ఋణం తీసుకుని బ్యాంకుని మోసం చేసి కంపెనీ పేరుమర్చి భార్య భర్తలు ఇద్దరు పేరులు మార్చి తన దగ్గర పని చేసి ఇద్దరినీ డైరెక్టర్స్ గా పెట్టారు. ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్లని పెట్టి అక్కడ మోసం చేసారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకి పాల్పడింది కేశినేని నాని. గత 10 సంవత్సరాలు రాజకీయ పదవిని అడ్డం పెట్టుకుని దుర్వినియోగనికి పాల్పడ్డడు. బ్యాంక్ పేరు బ్యాంక్ వివరాలు షెల్ కంపెనీల వివరాలు అన్ని చూపిస్తున్నాం కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలి. రెండు సార్లు టికెట్ ఇచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడిచాడు. రాజకీయాల్లో లేను అంటూనే ఒక రాజకీయ ఎజెండా తో లిక్కర్ స్కాం విషయాన్నీ పక్క దారి పట్టిస్తున్నారు. గత సంవత్సర కాలం లో ఏనాడుయినా విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడరా. కేశినేని చిన్ని వెనుకబడిన ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. తిరువూరు మైలవరం నందిగామ జగ్గయ్యపేట ప్రాంతాలలో యువతను ప్రోత్సహం అందిస్తున్నారు. కేశినేని నాని ఇప్పటికైనా విమర్శలు మాని నైతిక విలువ కాపాడుకోండి. టీం ఎన్టీఆర్ జిల్లా లో 7 మంది శాసన సభ్యులు ఈ 11 నెలల కాలం లో చిన్ని చేసిన అభివృద్ధి ఏంటో చెబుతాం. మీరు 10 సంవత్సరాలు చేసింది ఏంటని ప్రశ్నించారు.


# మన మిత్ర తో మరింత మెరుగైన సేవలు

రాయచోటి, మే 13:వాట్సాప్ ద్వారా ప్రభుత్వ పాలనలో భాగంగా వాట్సాప్ మనమిత్ర స్టాండీని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందేందుకు 9552300009 నెంబర్ కు వాట్సాప్ లో "హాయ్" అనే మెసేజ్ పెడితే సరిపోతుందని, తర్వాత వాట్సాప్ లో వచ్చే సూచనల ప్రకారం ప్రజలు తమకు కావలసిన సేవలను పొందచ్చన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవెన్యూ, ఏపీఎస్ఆర్టీసీ, టీటీడీలో బుకింగ్, అన్నా క్యాంటీన్లో టోకెన్ బుకింగ్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ స్టేటస్, పంచాయతీరాజ్ సేవలు, తదితర సేవలను పొందొచ్చన్నారు. ఈ సందర్భంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ వాట్సాప్ మనమిత్ర స్టాండిలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తామని, దానిమీద ఉన్న క్యూ ఆర్ కోడును స్కాన్ చేయడం ద్వారా లేదా 9552300009 నెంబర్కు వాట్సాప్ లో హాయ్ మెసేజ్ పెట్టడం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకోవచ్చు అన్నారు. ప్రజలకు అవసరమైన వివిధ పౌర సేవలను సులభంగా మరియు సమర్థవంతంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారితో జిల్లాలో అమలవుతున్న పౌరసరఫరాల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు కలెక్టర్ (పౌరసరఫరాలు), అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు నిత్యఅవసర వస్తువుల ధరలు నియంత్రించేనీదుకు చర్యలు తీసుకొంటామని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి తెలిపారు. ది. తేది. 12.05.2025 న ఆయన తన కార్యాలయములో హోల్ సేల్ వ్యాపారులతో సోమవారం సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిక చేసిన 22 రకాల నిత్యవసర సరుకులు, మరియు కూరగాయలు మరియు 16 రకాల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు సేకరిస్తున్నట్లు తెలిపినారు.

ప్రతి దుకాణము వద్ద సరుకుల ధరల పట్టిక, ఆదే విధనీగా నిల్వల వివరాలు ప్రచురించాలన్నారు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ పై నిల్వ వివరాలు, నమోదు చేయాలని చెప్పారు. అక్రమనీగా సరుకులు నిల్వ ఉంచి నల్లబజారుకు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని తెలియజేయడమైనది. నిత్యఅవసర వస్తువుల ధరలు ప్రస్తుతనీ నిలకడవున్నాయని, ఇటేవల ఇండియా పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపద్యంలో నిత్యఅవసర వస్తువుల లభ్యత, ధరల పై సామాజిక మధ్యమాలలో వస్తున్న వార్తలను నమ్మ వద్దని, అలాగే పెట్రోల్, డీజిల్ ఎటువంటి కొరత లేదని తెలియజేసినారు.

# మే 31 వరకు.. ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు మరోసారి పొడిగింపు

హైదరాబాద్: లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్ఆర్ఎస్‌పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయాన్ని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత మంది దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకు పొడిగించే యోచనలో ఉన్నది.




# సైనికుల సంకల్పానికి దైవ బలం తోడుండాలి

**ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రమూకల ఆట కట్టించాం**

**సరిహద్దుల్లో సైనికుల పోరాటం స్ఫూర్తివంతం**

**జాతీయతను పెంపొందించే విషయంలో జనసేన పార్టీ ముందుంటుంది**

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్రు, శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్ దేశ ప్రజలంతా భారత సైన్య పరాక్రమాన్ని చూశారు. అమాయకులైన 26 మంది పర్యాటకుల్ని పెహల్గాంలో పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల్ని తుద ముట్టించడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా శత్రువును బలమైన దెబ్బ కొట్టాం. ఈ కీలక సమయంలో దేశ ప్రజల ఐక్యత మరోసారి నిరూపితమైంద'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. సైన్యానికి దేశ ప్రజలందరి మద్దతుతోపాటు, దైవ బలం మెండుగా ఉండాలని ప్రార్థిస్తూ ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో మంత్రి శ్రీ మనోహర్ గారితో పాటు శాసనమండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు, జనసేన నాయకులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ"అమ్మవారి ఆశీస్సులు మన దేశ సైనికులకు తోడుగా ఉండాలని దుర్గమ్మకు పూజలు చేశాం. దేశ ప్రజల మనోబలంతో భారత సైనికులు ప్రతి అడుగు ముందుకు వేస్తూ ముష్కరులను తుద ముట్టించేలా చూడాలని ప్రార్థించాం. వర్తమాన రాజకీయా ల్లో దేశం కోసం అందరిలో స్ఫూర్తి నింపుతూ, జాతీయతా భావాన్ని యువతలో తీసుకొచ్చేలా జనసేన పని చేస్తుంది. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలనుసారం జనసేన ఎమ్మెల్యేలు, నాయకులు, వీర మహిళలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకతోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా పూజలు చేస్తున్నారు. సైనికుల సంకల్ప బలానికి దైవ బలం తోడుగా ఉండాలని అన్ని చోట్లా పార్టీ శ్రేణులు పూజల్లో పాల్గొంటున్నారు. అమాయకులైన పర్యాటకులను ఉగ్రవాదులు అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కూడా పాకిస్థాన్ ఉల్లంఘించి మళ్లీ కాల్పులకు తెగబడటం ఆ దేశ నిజ స్వరూపాన్ని బయటపెడుతోంది. మన భారత సైన్యం ఎలాంటి దాడిని అయినా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పాకిస్థాన్ చర్యల వల్ల మరోసారి సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి కీలకమైన సమయంలో దుర్గమ్మ అనుగ్రహం మన సైనికులకు ఉండాలని వేడుకున్నాం. గత ఏడాది ఎన్నికలు ఇదే సమయానికి జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి నేతలంతా కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్ర ప్రజలకు అంకిత భావంతో పని చేసేలా వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటాం. ఆలయాలతో పాటు చర్చిలు, మసీదుల్లో కూడా సైనికులకు అండగా ఉండేలా జనసేన నాయకులు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు" అన్నారు.

# ఘనంగా పల్లా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు

విశాఖపట్నం,అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలతో నిత్యం మమేకమయ్యే నాయకుడు పల్లా శ్రీనివాసరావు అని రాష్ట్ర కో-ఆపరే టివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేష న్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మది నోత్సవం సందర్భంగా జిల్లా తెలు గుదేశ పార్టీ కార్యాలయంలో గండి బాబ్జి అధ్యక్షతన జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో పల్లా శ్రీనివాసరావు గెలిచారు. పల్లా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గా సేవా లందిస్తున్నారు.పల్లా శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టా లని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు దయతో నాకు మేయర్ గా అవకాశం వచ్చింది.పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాము అని అన్నారు. 100 సంవత్సరాలు టీడీపీ కి సేవ చేసే అవకాశం పల్లా శ్రీనివాస్ కు ఇవ్వాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## తిరుమల శ్రీవాణి దర్శన టికెట్లకు తగ్గిన డిమాండ్

తిరుమల ,శ్రీవాణి దర్శన టికెట్లకు గత వారం నుంచి స్పందన తగ్గింది. ఆరు రోజుల్లో 4113 టికెట్లు మిగిలిపోవడం గమనార్హం.తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం రోజూ వేలాది మంది భక్తులు పోటీపడుతుంటారు. సాధారణ సర్వదర్శనం నుంచి రూ.300 ప్రత్యేక దర్శనానికి, వీఐపీ బ్రేక్ దర్శనానికి, ఆర్జిత సేవలతో పాటు శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు కూడా భక్తులకి అందుబాటులో ఉంటాయి. అయితే ఇటీవల శ్రీవాణి ట్రస్ట్ టికెట్లకు ఆశించినంత స్పందన లేకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీసింది.టీటీడీ ప్రతిరోజూ సుమారు 1500 శ్రీవాణి దర్శన టికెట్లను విడుదల చేస్తుంటుంది. కానీ గడచిన ఆరు రోజులలో కలిపి 4113 టికెట్లు బుక్ కాకుండా మిగిలిపోయాయి. గతంలో ఈ టికెట్లకు మంచి క్రేజ్ ఉండేది. భక్తులు ముందుగానే బుక్ చేసుకోవడం వల్ల, ఈ టికెట్ల కోసం తిరుపతి ఎయిర్‌పోర్టులోనూ, తిరుమలలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది.శ్రీవాణి ట్రస్ట్ టికెట్ పొందాలంటే భక్తులు ముందుగా ట్రస్ట్‌కు రూ.10,000 విరాళంగా చెల్లించాలి. తర్వాత రూ.500 అదనంగా చెల్లించి దర్శన టికెట్ పొందే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా టీటీడీకి విరాళాలు అందగా, భక్తులు ప్రత్యేక దర్శనం పొందే అవకాశం లభించేది. అయితే, ఇప్పుడు టికెట్లు మిగిలిపోతుండడం చూసి టీటీడీ కూడా ఆశ్చర్యపోతుంది.


## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మే 13 (శ్రీచక్ర): నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన అశోక్ నగర్, ఆనంద్ థియేటర్ సమీపంలోని శ్రీ బసవ సర్కిల్, గడియారం ఆసుపత్రి, అమీర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. హంద్రీ నదిలో జరుగుతున్న ముళ్ళ పొదల తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు.ఆనంద్ థియేటర్ సమీపంలో కిసాన్ ఘాట్ వెళ్ళు మార్గాన కూడలి ఏర్పాటుకు, గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అక్కడే జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అమీర్ హైదర్ నగర్ కాలనీలో రహదారుల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, పారిశుధ్య తనిఖీదారులు వలి, మునిస్వామి, లోకేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ రథంపై శ్రీ ప్రహ్లాద రాయలు



మంత్రాలయం, మే13(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం సాయంత్రం స్వర్ణ రథంపై శ్రీ ప్రహ్లాద రాయలను ఊరేగించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. అంతకు ముందు శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సాయంత్రం రథోత్సవంలో భాగంగా స్వర్ణ పల్లకి, గజ, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై శ్రీ ప్రహ్లాద రాయలను ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం ఉయ్యాల మంటపంలో ఉత్సవ మూర్తి కి ఊంజల సేవా చేసి మహా మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రథోత్సవాల్లో పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసిన నల్లపరెడ్డి వినోద్ రెడ్డి



కోట మే 13 (శ్రీచక్ర): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి,సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి నీ మంగళవారం విజయవాడ లోని సోమిరెడ్డి నివాసం లో కోట,వాకాడు కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయుకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మద్దాలి సర్వోతమ రెడ్డి,సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి లుమర్యాదపూర్వకంగా కలిసీ పుష్ప గుచ్చం అందజేశారు.ఇటీవల నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవీకి మరియు వైసీపీ ప్రాధమిక సభ్యత్వం కు రాజీనామా చేసి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నేత్రుత్వం లో మంత్రి లోకేష్ బాబు సమక్షంలో టిడిపి లోచేరారు.ఈసందర్బంగా మంగళవారం నెల్లూరు లోని వేమిరెడ్డి స్వగృహం లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసిన వినోద్ కుమార్ రెడ్డి అనంతరం నెల్లూరు నుండి విజయవాడ కు చెరుకొని సోమిరెడ్డి ని ఆయన స్వగృహం లో కలిశారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వినోద్ కుమార్ రెడ్డీకి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. వినోద్ కుమార్ రెడ్డి కూడ సోమిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో వినోద్ కుమార్ రెడ్డి తో పాటు మద్దాలి సర్వో తమ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి లు కూడ సోమిరెడ్డి కి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.

# క్రమ-శిక్షణతో కూడిన సాధన అవసరం

### - రాష్ట్ర ఉషు పోటీలను ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ.వెంకటేష్





కర్నూలు స్పోర్ట్స్, మే 13 (శ్రీచక్ర) :క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన సాధన చేస్తేనే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ.వెంకటేష్ అన్నారు. మంగళవారం నగరంలోని బి క్యాంప్ లో గల శ్రీ లక్ష్మి టీజీ వెంకటేష్ కళ్యాణ మండపంలో జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 10వ సబ్ జూనియర్, 11వ జూనియర్, సీనియర్ పోటీలను టీ.జీ. వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ.జీ. మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉషు లాంటి మార్షల్ ఆర్ట్స్ ను నేర్చుకుంటే ఆపద సమయాల్లో తమని తాము కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించేందుకు దోహదపడుతుందన్నారు. క్రీడాకారుల సంక్షేమం కోసం టీజీవి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావాన్ని అలవర్చుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి పోటీలలో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆది విష్ణు, నరసింహారావు లు మాట్లాడుతూ 11 జిల్లాల నుంచి 250 క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కర్నూలు ఉషు జిల్లా సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఆనంద దాయకమన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు వివిధ రాష్ట్రాల్లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, పోటీల నిర్వాహక కార్యదర్శి టి.శ్రీనివాసులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు సుందర్రావు, సంయుక్త కార్యదర్శి శివకుమార్, శిక్షకుడు సాయి మోహన్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా స్కేటింగ్ సంఘం సీఈవో సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి

**వార్తా కథనాలపై వెంటనే స్పందించాలి**
**ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు సమీక్ష చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మే 13 (శ్రీచక్ర): జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి ఇది కీలకమైన సమయం అని, జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పత్రికల్లో తాగునీటి సమస్యలకు సంబంధించి వచ్చే కథనాల పై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, ఈవో పీఆర్డీ లు సమీక్ష చేసుకోవాలన్నారు..రక్షిత మంచినీటి పథకాలు, ట్యాంకులు, ఫిల్టర్లు, పంపిణీ వ్యవస్థ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు.. పంచాయతీ,మండల పరిషత్ , జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకునిఅవసరమైన వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు..ఇంకా నిధులు అవసరం అయితే ప్రభుత్వానికి రాయాలని అధికారులకు సూచించారు..కోడ్ ఆలూరు, ఆస్పరి, తుగ్గలి, మంత్రాలయం, గోనెగండ్ల, కౌతాళం, ఎమ్మిగనూరు, నందవరం, కోసిగి, హోళగుంద తదితర మండలాల్లో తాగునీటి ఇబ్బందులపై వచ్చిన కథనాల గురించి అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారా అని ఎంపిడిఓ లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ప్రశ్నించారు..ఆయా మండలాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు..సబ్ కలెక్టర్, ఆర్డీవోల తో మాట్లాడుతూ ఆయా డివిజన్ లలో నీటి సమస్యలపై ప్రతి రోజు సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. వార్తా కథనాలు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరమైన చోట నీటిని ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో నీటి సమస్య గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను అడిగి తెలుసుకున్నారు..వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. కర్నూలు లో ఎస్ ఎస్ ట్యాంక్, సుంకేసుల రిజర్వాయర్ లో పూర్తి సామర్థ్యంతో నీటి నిల్వ ఉండడం వల్ల తాగునీటికి ఇబ్బంది లేదని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు వివరించారు.. అలాగే ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు లో కూడా నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయా పట్టణాల మున్సిపల్ కమిషనర్ లు వివరించారు. గాజులదిన్నె రిజర్వాయర్, ఎల్ ఎల్ సి ల గురించి ఇరిగేషన్ ఎస్ ఈని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు,ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరో 16 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాదం.

**సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి**
**ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, భక్తుల భద్రతకు పెద్దపీట**
**ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ**
**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు . మే .13 . శ్రీ చక్ర.రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అమలుచేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తిస్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాదం వితరణ ఇప్పటికే జరుగుతుందని, మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చువుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండురోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని వున్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీనరసింహా ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికీ ఇకనుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు.ప్రతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఆగమపండితుల ఆధ్వర్యంలోనే జరగాలని ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు అన్ని ఆలయాల్లో ఆగమ పండితుల నిర్ణయాల మేరకు పూజాకైంకర్యాలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చేటువంటి వార్షిక ఆదాయమును బట్టి ఆలయాలు విడివిడిగా విభజించడం జరిగిందన్నారు. 6ఏ కేటగిరీలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల్లో ఉన్నటువంటి ఆదాయ వనరులను బట్టి, కొంచెం ఆదాయం వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆనం చెప్పారు.ప్రతి ఆలయంలో ఆధ్యాత్మికత భావన ఉట్టిపడేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు ఆలయాల్లో శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు జరిగేలా, ప్రతిరోజూ తెల్లవారుజామునుంచే ఆలయాల్లో ఓంకారనాదం, మంత్రోచ్ఛరణలు వినిపించేలా, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. ప్రముఖ శక్తిపీఠం, జ్యోతిర్లింగమైన శ్రీశైలం ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని, ఈ ప్రముఖ శైవ క్షేత్రం వచ్చేటువంటి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవక్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారి ఆదేశాలు, సూచనలు పాటిస్తూ దేవాదాయశాఖ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఆలయంలోనూ భక్తులకు సంతృప్తికరంగా దర్శన, వసతి ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసిన నల్లపరెడ్డి వినోద్ రెడ్డి



కోట మే 13 (శ్రీచక్ర): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి,సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి నీ మంగళవారం విజయవాడ లోని సోమిరెడ్డి నివాసం లో కోట,వాకాడు కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయుకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మద్దాలి సర్వోతమ రెడ్డి,సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి లుమర్యాదపూర్వకంగా కలిసీ పుష్ప గుచ్చం అందజేశారు.ఇటీవల నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవీకి మరియు వైసీపీ ప్రాధమిక సభ్యత్వం కు రాజీనామా చేసి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నేత్రుత్వం లో మంత్రి లోకేష్ బాబు సమక్షంలో టిడిపి లోచేరారు.ఈసందర్బంగా మంగళవారం నెల్లూరు లోని వేమిరెడ్డి స్వగృహం లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసిన వినోద్ కుమార్ రెడ్డి అనంతరం నెల్లూరు నుండి విజయవాడ కు చెరుకొని సోమిరెడ్డి ని ఆయన స్వగృహం లో కలిశారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వినోద్ కుమార్ రెడ్డీకి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. వినోద్ కుమార్ రెడ్డి కూడ సోమిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో వినోద్ కుమార్ రెడ్డి తో పాటు మద్దాలి సర్వో తమ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి లు కూడ సోమిరెడ్డి కి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.

# సత్యదేవుణ్ణి దర్శించుకున్న హైకోర్టు జడ్జి కిరణ్మయి




కాకినాడ జిల్లా,అన్నవరం : అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారిని మంగళవారం నాడు ఏపీ హైకోర్టు జడ్జి ఎమ్. కిరణ్మయి తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం దేవస్థానం పండితులు ఆశీర్వచనం అందించగా... ఈఓ, చైర్మన్ లు సత్యదేవుని చిత్రపటంతో పాటు, ప్రసాదాన్ని అందించారు.

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన ఆంధ్రప్రదేశ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం..



భీమవరం మే 13( శ్రీ చక్ర ) రెడ్ క్రాస్ సేవలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా ఇటీవల రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జకరయ్యలు శాలువాతో సత్కరించి, చిత్ర పటాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ, రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంలో భీమవరం డివిజన్ అధ్యక్షులు కెనడి, నరసాపురం డివిజన్ అధ్యక్షులు సత్తిబాబు, అత్తిలి మండల విఆర్ఓలు రామకృష్ణ, గోపికృష్ణ కుమార్ భీమవరం వీఆర్వోలు ప్రజ్యోతన, పార్వతి,విజయ, కిరణ్మయి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ త్రినాధ్ రావు కి మోడరన్ ఆత్మీయ సత్కారం



రామచంద్రపురం, మే 13 (శ్రీచక్ర)ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఎం. త్రినాద్ రావు మోడరన్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఆరవ సెమిస్టరు వైవో పరీక్షలకు ఎగ్జామినర్ గా వచ్చారు. ఈ నేపద్యంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న ప్రొఫెసర్ త్రినాధ్ రావు మోడరన్ విద్యాసంస్థలకు ఎగ్జామినర్ గా హాజరు కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి. వెంకటేశ్వర్లు, సి. హెచ్. రాజేష్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో జాగ్రత్తలపై నేడు మాక్ డ్రిల్.- జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి.

భీమవరం మే 12 (శ్రీచక్ర)×అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజల అవగాహనకు మే 14 బుధవారం భీమవరం బస్టాండ్ ప్రాంగణంలో 'మాక్ డ్రిల్' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలను సంసిద్దులను చేసేందుకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమవరం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో మే 14 ఉదయం 9.30 గంటలకు మాక్ డ్రిల్స్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన సభ్యులు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొంటారన్నారు. జిల్లాలో తుఫానులు, వరదలు వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఏర్పాటుచేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో పోలీసు, రెవిన్యూ, ఫైర్, ఆర్టీసీ, వైద్య శాఖ, విద్యుత్ శాఖ, రాష్ట్ర విపత్తు నివారణ, సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.



# మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం మే 13 (శ్రీ చక్ర )మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను 9552300009 ద్వారా పొందవచ్చునని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "మనమిత్ర" స్టాండిలను మండలాలు వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ధ్రువపత్రాలన్నీ వాట్సాప్ ద్వారానే ప్రజలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ను అందుబాటులో తీసుకురావడం జరిగింది అన్నారు. తొలి విడత పెద్ద మొత్తంలో సేవలను వాట్సప్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండానే, మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ లో అప్లై చేసుకోవచ్చు అని అన్నారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పనిచేస్తుందన్నారు. దేవదాయ, రెవెన్యూ, మున్సిపల్, తదితర శాఖలలో చెల్లింపులు, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు, వివిధ రకాల ధ్రువపత్రాలు జారీ సేవలు పొందవచ్చు అన్నారు. వాట్సాప్ ద్వారా పౌరులకు లభించే సేవలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలకు, ఎంపీడీవో కార్యాలయాలకు, మున్సిపాలిటీలకు "మనమిత్ర" స్టాండిలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించేలా "మనమిత్ర" స్టాండిలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.- జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి.





భీమవరం మే 13( శ్రీచక్ర)జిల్లాలో ఆప్షన్ -3 ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కాంట్రాక్టర్లను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారుమంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేదలకు నిర్మించి ఇచ్చే గృహలలో ఆప్షన్ -3 క్యాటగిరికి సంబంధించి గృహ నిర్మాణాలపై కాంట్రాక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్ధిదారులలో గృహ నిర్మాణము చేసుకోలేని వారికి ప్రభుత్వ ఇల్లు కట్టించి ఇచ్చేలా ఆప్షన్-3 క్యాటగిరిలో జిల్లాలో 6,960 గృహములు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం పనులు తీసుకున్న 49 మంది కాంట్రాక్టర్లు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ గృహముల నిర్మాణంలో జాప్యం చేసిన అజయ్ వెంచర్స్ కు సంబంధించిన ముగ్గురు కాంట్రాక్టర్లకు, సరిగా ప్రగతి సాధించని వారికి నోటీసులు జారీ చేసి గృహములు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో 6,960 గృహములకు గాను 894 గృహములు పూర్తి అయినవని అన్నారు. స్లాబ్ పూర్తి అయిన 373 గృహములకు సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, తలుపులు, మరుగుదొడ్లు, పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణశాఖ అధికారులును ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ చేపట్టిన 9,107 గృహములు మే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 3,487 మాత్రమే పూర్తి అయినవని ఇంకా పూర్తి చేయవలసిన 5,620 గృహములు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ పేమెంట్లు త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ని ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చియ్య, డ్వామా పిడి కె. సి హెచ్ అప్పారావు, గృహ నిర్మాణ శాఖ డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వ విలువలతో నర్సులు పనిచేస్తారు: డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం,మే 13(శ్రీచక్ర) విధినిర్వహణలో నర్సులు మానవత్వ విలువలతో పనిచేస్తారని వారిని రోగులు ప్రేమతో దైవత్వంతో చూడాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ మనకు నర్సులు దైవ సమానులు అని చెప్పారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ పెంకే గోవిందరాజులు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఎప్పుడు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుందని భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ అలై వనము శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్లు మనకు వైద్యం చేస్తే నర్సులు వైద్య సహాయకులుగా ఉండి రోగులకు ఎంతో ఆప్యాయంగా రోజంతా సేవలు చేస్తారని డాక్టర్ ఇచ్చిన సూచనలన్నీ దగ్గరుండి నర్సులు చూసుకుంటారని అటువంటి నర్సులను గౌరవించడం మన బాధ్యత అని చెప్పారు. నర్సులు కృష్ణవేణి నాగదేవి సరళ శ్రీమతి కృష్ణవేణి నూకరత్నం లను సత్కరించారు .ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు కోశాధికారి కొత్త శ్రీరాములు జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పింకీ శివ కుమార్ కోశాధికారి కిరణ్ కుమార్ జి ఏ ఆర్ లక్ష్మి నాగేంద్ర టీ వీరభద్రరావు ప్రసాద్ శ్రీను భవాని నాగమణి సరళ అనుష ఉపేంద్ర తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

కోట మే 13 (శ్రీ చక్ర) : రీ సర్వేతో రైతుల భూసమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తాహసిల్దార్ కే.జే జే రావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం కోట మండలం ఇల్లకూరుపాడు గ్రామం వద్ద రీ సర్వేలో భాగంగా క్షేత్ర స్థాయిలో సర్వే జరుగుతున్న సందర్బంలో సర్వే చేయి ప్రదేశంను సందర్శించడం జరిగింది. ఈ భూ సర్వేలో రైతులకు పలు సందేహాలును అందజేశారు.అదేవిధంగా సర్వే టీమ్ ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపిరెడ్డి,వి ఆర్ ఓ శ్రీనివాసులు, సర్వేయర్ మహేష్,సౌమ్య,రైతులు ఉన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి...!

## టిడిపి నేతలు వాసంశెట్టి సత్యం, గన్ని కృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపు.






రామచంద్రపురం,మే 13 (శ్రీచక్ర) రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, పార్టీ నిర్మాణంలో కార్యకర్తలే ముఖ్య భూమిక అని, పార్టీ బలోపేతానికి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు మరింత కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి సత్యం, నియోజకవర్గ సంస్థ ఎన్నికల పరీక్షలకు గన్ని కృష్ణలు పిలుపునిచ్చారు . ఈ మేరకు మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలుకు పైగా నమోదు చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిందని, దీని వెనుక పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తో పాటు కార్యకర్తల కృషి వర్ణించలేనిది అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా యూనిట్, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు మరింత కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలకు తెలిసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జులు సమన్వయంతో ముందుకెళుతూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాలు, వార్డులు స్థాయి నుంచి ప్రజలతో మమేకమవుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. పార్టీ నిర్మాణంలో శ్రమిస్తున్న కార్యకర్తలకు ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నీ కలిసిన టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ రెడ్డి





కోట మే 13 (శ్రీచక్ర) : నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి,కోవూరు ఎమ్మెల్యే,టీ టీ డీ బోర్డు సభ్యురాలు శ్రీ మతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నీ తెలుగుదేశం పార్టీ నాయుకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,మద్దాలి సర్వోత్తమ రెడ్డి,సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి వచ్చిన కోట,వాకాడు మండలం టిడిపి నాయుకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నీ శాలువాతో సత్కరించారు.ఇటీవల నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వైసీపీ కి గుడ్ భై చెప్పి సత్యవేడు లో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.టిడిపి లో చేరిన సందర్బంగా వినోద్ రెడ్డి వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వినోద్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే తో భేటీ అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయుకులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

# అర్థం కాని పవన్ స్ట్రాటజీ



విజయవాడ, మే 13 జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మౌనంగానే ఉంటూ తాను అనుకున్నది సాధిస్తున్నట్లు కనపడుతుంది. పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు వరకూ కాస్త అగ్రెసివ్ గా కనపడేవారు. 2014 లో జనసేన పార్టీని పెట్టిన నాటి నుంచి ఆయన బహిరంగ సభల్లోనూ, రోడ్ షోల్లోనూ అన్ని పార్టీలపై విరుచుకుపడే వారు. తనకు ఒకసారి అధికారం ఇవ్వాలని పదే పదే కోరారు. 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడించడంతో ఆయన ఆలోచన మారింది. 2014 తరహాలో కూటమిని ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వాన్ని అయితే గద్దెదించగలిగారు. పవన్ కల్యాణ్ అనుకున్నది సాధించారని, పట్టుదలతో ఆయన రాజకీయంగా తీసుకున్న వ్యూహాలు ఫలించాయన్న ప్రశంసలు అందుకున్నారు. 2024 లో సూపర్ కాంబినేషన్ తో కూటమి హిట్ అయింది. 164 స్థానాల్లో విజయం సాధించింది. జనసేన పార్టీ అయితే వందకు వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. పోటీ చేసిన అన్ని శాసనసభ స్థానాల్లోనూ, పార్లమెంటు స్థానాల్లోనూ గెలుపొందింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పవన్ హర్ట్ కాకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ మైండ్ సెట్ తెలిసిన చంద్రబాబు అందుకు అనుగుణంగా ట్యూన్ అయ్యారు. పవణ్ ఏదీ తనకు కావాలని అడగరు. కానీ పవన్ ఆలోచనలను గుర్తించి చంద్రబాబు వాటిని అమలు చేస్తుండటంతో పవన్ కల్యాణ్ కూడా ఖుషీ ఫీలవుతున్నారు. ప్రధానంగా ఆయన తనకు కావాల్సిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖను పట్టుబట్టి తీసుకున్నారు. ఆ శాఖకు సంబంధించి పవన్ నుంచి ఏదైనా నోట్ వచ్చిన వెంటనే దానికి సంబంధించిన నిధులు ఆగడానికి వీలులేదని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. పవన్ నుంచి వచ్చిన ఫైలు చూడాల్సిన పనిలేదని, నేరుగా తనకు ఆమోదం పంపాలని కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులకు చెప్పినట్లు టాక్. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన కోరిన నిధులను కూడా వెంటనే సమకూర్చుతున్నారు. మరొక వైపు మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ ను తన సోదరుడిగా సంభోదిస్తూ ఆయనకు మంచి గౌరవమిస్తూ కూటమి ట్రాక్ తప్పకుండా వ్యవహరిస్తున్నారు. ఇక ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత చంద్రబాబు ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా కలవకపోయినా నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఆయన నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే జనసేనకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ వస్తున్నారు. ఇటు జనసేన కూడా క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలంటే ఆ పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది పవన్ అభిప్రాయం. ఈ మేరకు భర్తీ అయ్యే పోస్టుల్లో అగ్రభాగం టీడీపీ తీసుకున్నప్పటికీ జనసేనకు కూడా తగినన్ని ఇస్తూ పవన్ కల్యాణ్ మాటకు ప్రభుత్వంలో తిరుగులేదన్న సంకేతాలను చంద్రబాబు సయితం బలంగా పంపుతున్నారు. మొత్తం మీద మౌనంగా ఉండి పవన్ తనకు కావాల్సిన రీతిలో అన్నీ సాధించుకుంటున్నారని, ఇదొక రకం వ్యూహమని రాజకీయ విశ్లేషకులు అంటున్నా రు

# పార్టీ ప్లీనరీకి బ్రేక్

కడప, మే 13, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్లిప్తత పార్టీ శ్రేణుల్లో నిరాశ నింపుతుంది. కేవలం తాడేపల్లి కార్యాలయంలో సమావేశాలు పెడితే కుదరదు. పార్టీ ప్లీనరీ జరపాలన్న స్పృహ కూడా జగన్ కు లోపించింది. పార్టీ ప్లీనరీ ఎవరైనా నిర్వహిస్తారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్లీనరీ ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతం పై చర్చించుకుంటారు. అంతేకాదు పార్టీకి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్లీనరీ ఒకటి రెండురోజులు జరిపితే ఈ కిక్కు వేరుగా ఉంటుంది. పార్టీ క్యాడర్ లో ఉత్సాహం మాత్రమే కాదు.. హాజరయిన కార్యకర్తలను చూసి ప్రత్యర్థులు సయితం ఆశ్చర్యపోతారు. అలాంటిది జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జరిపేందుకు కూడా చేతులు రావడం లేదు. ఆయన ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి జులై ఎనిమిదో తేదీన ప్లీనరీని ఏర్పాటు చేస్తారు. అయితే పార్టీ ఆవిర్భావం జరిగిన తర్వాత ప్లీనరీలు అతి కొద్దిసార్లు మాత్రమే నిర్వహించారు. అదీ అధికారంలోకి రాకముందు ఒకటి రెండు సార్లు మాత్రమే నిర్వహించారు. అంతే తప్ప పెద్దగా ప్లీనరీలను నిర్వహించిన దాఖలాలు లేవు. ఎందుకో తొలి నుంచి జగన్ ప్లీనరీ నిర్వహణ పట్ల అంతగా మొగ్గు చూపడం లేదు. ప్రత్యర్థిగా భావిస్తున్న తెలుగుదేశం పార్టీని తీసుకుంటే అధికారంలో ఉన్నా, లేకపోయినా మహానాడును ఖచ్చితంగా జరుపుతారు. అధికారంలో ఉన్నదానికంటే రెట్టింపు ఉత్సాహంతో అధికారంలో లేనప్పుడు టీడీపీ బాగా జరుపుకుంటుంది. గత ఎన్నికలకు ముందు ఒంగోలులో నిర్వహించిన మహానాడు పార్టీకి మంచి హైప్ తెచ్చిపెట్టింది. ఈ సంగతి జగన్ కు తెలియంది కాదు. కానీ ప్లీనరీ ఏర్పాటుకు మాత్రం జగన్ ముందుకు రావడం లేదు. ప్లీనరీ అంటే జగన్ కాదు.. కార్యకర్తలకు పండగ. ఎందుకంటే తమకు ఇష్టమైన పార్టీ ప్లీనరీకి దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి జెండా పట్టుకుని మరీ నినదిస్తారు. కార్యకర్తలకు పార్టీ నాయకత్వం చేసేదేమీ ఉండదు. మంచి భోజనాలు పెట్టడం తప్పించి. అంతకు మించి కార్యకర్తలు కూడా ఏదీ కోరుకోరు. తమ ప్రత్యర్థి పార్టీలు పండగలా ప్లీనరీలు జరపుకుంటుంటే ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు మాత్రం నిరాశగా ప్లీనరీ ఎప్పుడు పెడతారో? నన్న ఆశతో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కొన్ని నిర్ణయాలు ఇలా ఎందుకు తీసుకుంటారన్నది ఎవరికీ కానీ మొన్న జగన్ పార్టీ ప్లీనరీపై స్పష్టత ఇచ్చారు. ఈ ఏడాది ప్లీనరీ లేదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలుకు దండలు వేసి మమ అనిపించేయడమేనని పరోక్షంగా చెప్పేశారు. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా జరుపుకుందామని చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఒకే సారి ప్లీనరీ జరిపారు. ఇలా జగన్ తన నిర్ణయాలతో పార్టీని తానే నిర్వీర్యం చేసుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అప్పుడు కూడా తాను పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకోవడానికే. ప్రతి ఏడాది ప్లీనరీ జరుపుతూ ఒక్కో ఏడాది ఒక్కో జిల్లాలో పెడుతుంటే అక్కడ వారికి మాత్రమే కాకుండా పార్టీ క్యాడర్ కు, నేతలకు కూడా ఉత్సాహం కలుగుతుంది.

# ఆ నలుగురు ఎవరు...

నెల్లూరు, మే 13, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ విస్తరణకు సిద్ధమయ్యారు. వచ్చే నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఇది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ నేతలను పక్కన పెట్టి మరీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఎవరికీ సీనియర్ నేతలన్న వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఎన్నోఏళ్లుగా తాము పార్టీని నమ్ముకుని ఉంటే తమకు విషయంలో ఇలా జరిగిందేమిటి? అనేక మంది సీనియర్ నేతలు నొచ్చుకున్నారు. బయటపడకపోయినా మనసులో మాత్రం అసంతృప్తిగానే ఉంటున్నారు. దీంతో విస్తరణలో అయినా తమకు స్థానం దక్కుతుందేమోనని భావిస్తున్నారు. చంద్రబాబు ఒకరకంగా యువకులను మంత్రులుగా చేసి పాలనను పరుగు పెట్టించాలని భావించారు. కొందరయితే భవిష్యత్ లో లోకేష్ నాయకత్వం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ కూడా బలంగా వినిపించింది టాలెంట్ కన్నా, సీనియారిటీ కన్నా కొత్త వాళ్లకు అవకాశమివ్వడంలో మర్మం తెలియక అనేక మంది పార్టీ కార్యకర్తలు కూడా ఒకరకంగా ఇలా ఎందుకు జరిగిందబ్బా? అని తమలో తాము ప్రశ్నించుకున్నారు. కానీ ఎవరికి సరైన సమాధానం మాత్రం దొరకలేదు. నిర్దాక్షిణ్యంగా చంద్రబాబు సీనియర్లను పక్కన పెట్టడం గతంలో ఎన్నడూ జరగకపోవడంతో దీనికి కారణాలేమిటన్న దానిపై లోతుగానే తెలుసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఏడాదిలోనే వారిలో కొందరికి సీన్ లేదని అర్థమయింది. తమ శాఖలపై పట్టు సంపాదించుకోవడం మాట అటుంచి కనీసం వారికి అప్పగించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు కొంత ఆందోళన చెందుతున్నారని తెలిసింది. జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లో నేతల మధ్య, కూటమి నేతల మధ్య సయోధ్యకు కూడా వీరు ప్రయత్నించడం లేదని, కొందరు అసలు జిల్లాల పర్యటన చేపట్టకపోవడంపై కూడా చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పాటు వైసీపీ నుంచి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం కూడా మంత్రులు చెప్పలేకపోతున్నారన్న భావన చంద్రబాబులో బలంగా నాటుకుపోయింది. దీంతో మంత్రి వర్గ విస్తరణంలో ముగ్గురు నుంచి నలుగురిని తప్పించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. వచ్చే నెలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జనసేన ఎమ్మెల్సీ నాగబాబును మంత్రివర్గంలో తీసుకునే కార్యక్రమం ఒకటుంది. ఈ కార్యక్రమంలోనే ముగ్గరి నుంచి నలుగురు మంత్రులను తప్పించి వారి స్థానంలో సీనియర్ నేతలను మంత్రులుగా చేయాలని భావిస్తున్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో తమకు అవకాశం గ్యారంటీ అని సీనియర్ నేతలు గట్టిగా నమ్ముతున్నారట. ఇక మరో రెండేళ్ల తర్వాత మళ్లీ విస్తరణ చేపట్టి ఎన్నికల టీం ను కూడా చంద్రబాబు సిద్ధం చేసుకుంటారని, అందుకోసం యువనేతల పదవులకు ఎసరు వచ్చినట్లేనన్న ప్రచారం పార్టీలో ఊపందుకుంది. అందుకే జూన్ నెల వస్తుందంటే మంత్రుల గుండెల్లో దడ మొదలయిందట.

# రివర్స్ గేర్ లో వై నాట్ కుప్పం




తిరుపతి, మే 13, వై నాట్ కుప్పం అంటూ హడావిడి చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని శపథం చేశారు. అంతటితో ఆగకుండా కుప్పంలో చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలో అడ్డుకున్నారు కూడా. ఒకానొక దశలో దాడి చేసిన ప్రయత్నం చేశారు. అటువంటి కుప్పంలో ప్రస్తుతం సీన్ రివర్స్ అయ్యింది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకునేందుకు కూడా పడరాని పాట్లు పడుతోంది. కుప్పంలో స్థానిక సంస్థలతోపాటు మున్సిపాలిటీని గెలిచేసరికి చంద్రబాబును సైతం ఓడిస్తామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కయ్యానికి కాలు దువ్వాయి. అక్కడ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ ను ఎమ్మెల్సీగా చేసేసరికి ఆయన నేనే ఎమ్మెల్యేను అన్నంత రేంజ్ లో విరుచుకుపడ్డారు. వెనుకా ముందు చూసుకోలేదు. అయితే ఇప్పుడు అదే భరత్ పై తిరుగుబాటు చేస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. భరత్ ను నమ్ముకుంటే పార్టీ తుడుచుపెట్టుకుపోతుందని హెచ్చరించారు. హాయ్ కమాండ్ కు హెచ్చరికలు పంపారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబుపై పోటీ చేశారు భరత్. జగన్ ప్రభంజనంలో చంద్రబాబు మెజారిటీ తగ్గింది. దీంతో భరత్ ను కార్నర్ చేసుకుని రాజకీయం మొదలుపెట్టారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తన పుంగనూరు కంటే కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఇక కుప్పంలో చంద్రబాబును ఓడించడమే తరువాయి అన్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించారు. జగన్మోహన్ రెడ్డి సైతం చంద్రబాబు పై భరత్ గెలిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. అయితే వారు ఒకటి తలిస్తే కుప్పం నియోజకవర్గ ప్రజలు మరోలా తలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తుడుచుపెట్టుకుపోయింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గంలో కనిపించకుండా మానేశారు. ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నారు.


ఈ తరుణంలో నియోజకవర్గంలోని శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు, సీనియర్ నేత ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి భరత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భరత్ తెలుగుదేశం పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయారని విమర్శించారు. టిడిపికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. భజన పరులకి పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి మేలు చేసేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేతలు. అయితే వెంటనే స్పందించిన భరత్ శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులతో పాటు సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలవిలలాడుతోంది. కనీసం పార్టీ వాయిస్ వినిపించేవారు కూడా కరువు అవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో కుప్పంలో ఏ స్థాయిలో విరుచుకుపడ్డారో తెలియనిది కాదు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వెళ్లిన చంద్రబాబుపై దాడి చేసినంత పనిచేశారు. ఓ మాజీ ముఖ్యమంత్రికి దారుణంగా అవమానించారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాక వికలం అయింది. ఉనికి చాటుకునేందుకు కూడా ఇబ్బంది పడుతోంది.

# టీడీపీలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

కర్నూలు, మే 13, రాయలసీమలో అనూహ్య ఫలితాలు సాధించింది టిడిపి కూటమి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతంగా ఉండే రాయలసీమలో ఆ పార్టీకి దారుణంగా దెబ్బతీసింది. కూటమి వేవ్ లో చాలామంది నేతలు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచారు. రాయలసీమలో ఈ స్థాయి విజయాన్ని చూసిన చంద్రబాబు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. చాలా రకాలుగా సూచనలు చేశారు. ఐకమత్యంతో ఉండి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎక్కడికక్కడే ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య విభేదాలు ఉన్నాయి. రోజురోజుకు అవి తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఇలానే కొనసాగితే కష్టమని ప్రచారం జరుగుతోంది. కర్నూలు జిల్లాలో ఈసారి టిడిపి కూటమి సత్తా చాటింది. 2014, 2019 ఎన్నికల్లో ప్రభంజనం చాటిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎక్కడ తోక ముడిచింది. కొత్త కొత్త నేతలు ప్రజాప్రతినిధులుగా మారారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి అనూహ్యంగా కర్నూలు ఎంపీ అయ్యారు. అయితే ఆది నుంచి శబరి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు కొందరు ఎమ్మెల్యేలతో విభేదాలు తలెత్తాయి. కొన్ని సందర్భాల్లో బయటపడ్డాయి కూడా. ఆమె ఎమ్మెల్యేలను ఏమాత్రం లెక్క చేయడం లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీంతో జిల్లాలోని చాలామంది ఎమ్మెల్యేలతో ఆమెకు పడడం లేదు. రాజాగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్యకు, ఎంపీ శబరి కి మధ్య ఉన్న వివాదాలు రోడ్డు ఎక్కాయి. ఏకంగా అధికారిక కార్యక్రమంలో ఈ విభేదాలు వెలుగు చూడడంతో జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. బైరెడ్డి కుటుంబ సొంత నియోజకవర్గం నందికొట్కూరు. ఆ నియోజకవర్గంలో పట్టు కోసం ఆ కుటుంబం పరితపిస్తుంది. అది రిజర్వుడు నియోజకవర్గం కావడంతో ఆ కుటుంబం పోటీ చేయడానికి వీలుపడడం లేదు. అయితే కర్నూలు నుంచి ఎంపీగా ఎన్నికైన శబరి నియోజకవర్గంలో పట్టు బిగించాలని చూస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా ఒక ఫైర్ స్టేషన్ నిర్మించాలని ప్రభుత్వం భావించింది. దీనికి శంకుస్థాపన జరపాలని అధికారులకు మంత్రి అనిత ఆదేశించారు. దీంతో అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలో ప్రోటోకాల్ ప్రకారం కర్నూలు ఎంపీ, నందికొట్కూరు ఎమ్మెల్యేలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమానికి ఎంపీ ని ఎందుకు పిలిచారు అంటూ ఎమ్మెల్యే జై సూర్య అధికారులను ప్రశ్నించారు. ముహూర్తానికి ముందే ఎంపీ రాకుండానే శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఎంపీ శబరి వచ్చేసరికి ఎమ్మెల్యే అక్కడ నుంచి వెళ్లిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం తాను వచ్చేదాకా ఎందుకు ఆగలేదని అధికారులను ప్రశ్నించారు. వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడితో ఆగకుండా ఎమ్మెల్యే చేసిన శంకుస్థాపనకు పక్కనే మరో శంకుస్థాపన చేశారు శబరి. అయితే ఎమ్మెల్యే జయ సూర్య వెనుక టిడిపి శ్రేణులు అధికంగా ఉన్నారు. ఎంపీ శబరి వెనుక మాత్రం పరిమిత సంఖ్యలో మాత్రమే కనిపించారు. మొత్తానికి అయితే కర్నూలు జిల్లాలో టిడిపిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తుండటం విశేషం. మరి హై కమాండ్ ఎలాంటి దిద్దుబాటు చర్యలకు దిగుతుందో చూడాలి.

# శ్రీవాణి దర్శన టికెట్లపై దుష్ప్రచారం సరికాదు: టీటీడీ

తిరుమలలో ఆఫ్‌లైన్ లో ఇస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల మిగిలిపోయాయంటూ సోషియల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీటీడీ పేర్కొంది. వాస్తవానికి ఆన్ లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్ పోర్ట్ లో 200 టికెట్లను అందుబాటులో ఉంచగా ఎప్పటికప్పుడు భక్తులు బుక్ చేసేసుకుంటున్నారు. ఏరోజు కూడా ఆన్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్నారు. గత కొన్ని రోజుల్లో ఆఫ్ లైన్ లో పదుల సంఖ్యలో తగ్గాయేకాని, కొందరు వ్యక్తులు సోషియల్ మీడియాలో గతవారం రోజుల్లో వందల సంఖ్యలో టికెట్లు మిగిలిపోయినట్లు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.




# కూటమిలో చిచ్చురేపుతున్న యార్లగడ్డ పదవి

మచిలీపట్నం, మే 13, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్.. ఈ పేరు తెలుగు రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. అలాగని ఈయన పూర్తిస్థాయి రాజకీయ నాయకుడు కాదు. అయితేనేం ఏ ప్రభుత్వం ఉన్నా.. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయన స్థానం పదిలం. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఓ పదిమంది సలహా సంఘం సభ్యులను నియమించింది. అందులో ఒకరు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. ఆయనకు ఇప్పుడు ఎలా పదవి వచ్చింది అన్నది ప్రశ్న. తప్పకుండా కూటమి నేతల సహాయం ఆయనకు ఉంటుంది. ఆ సాయంతోనే ఆయన పదవి పొందారు. అయితే చంద్రబాబుతో పాటు టిడిపిని వ్యతిరేకించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు పదవి ఎలా దక్కింది అన్నది ఇప్పుడు ప్రశ్న. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మంచి గుర్తింపు పొందారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే గౌరవం కూడా దక్కించుకున్నారు. టిడిపి తో పాటు చంద్రబాబును విమర్శించడంలో పోటీపడేవారు. సహజంగానే ఇది జగన్ మోహన్ రెడ్డిని ఆకర్షిస్తుంది. అందుకే కీలకమైన నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తూ వచ్చారు. అయితే జగన్ గ్రాఫ్ పడిపోయిందని తెలుసుకున్నారో ఏమో కానీ.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో నిరసిస్తూ నామినేటెడ్ పదవికి రాజీనామా చేశారు. అటు తరువాత కూడా జగన్ భజన చేయడం మానలేదు. చంద్రబాబు పై విమర్శలు కూడా మానలేదు. అటువంటి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు కూటమిలో పదవి దక్కడం మాత్రం నిజంగా విశేషమే. అయితే అది పెద్ద పదవి కాకపోయినా.. గత అనుభవాల దృష్ట్యా యార్లగడ్డకు ఇవ్వడం మాత్రం నిజంగా సాహసమే. 2014 నుంచి 2019 మధ్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేసిన హడావిడి అంతా కాదు. అప్పటివరకు గుర్తించిన ప్రభుత్వాలకు భిన్నంగా చంద్రబాబు సర్కారు వ్యవహరించింది. ఆ మాస్టారు ని దూరం పెట్టింది. దీనిని సహించుకోలేకపోయారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. చంద్రబాబు సర్కార్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని రేచ్చిపోయారు. మాతృభాషను చంపేస్తారా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి పంచన చేరి చంద్రబాబు సర్కార్ పై విషం చిమ్మే మేధావుల్లో చేరిపోయారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్. అప్పటినుంచి చంద్రబాబు సర్కార్ పై విమర్శలు చేయడమే ఆయన పని. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీప్రసాద్ కు రెండు పదవులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి.

అయినా సరే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో ఆ రెండు పదవులకు రాజీనామా చేశారు. సరిగ్గా ఎన్నికల ముందు సీన్ చూసి కూటమి తరపున ప్రచారం చేస్తానని చెప్పుకున్నారు. కానీ ఆయన సేవలను కూటమి వినియోగించుకోలేదు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జన్మించారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. మంచి విద్యాధికుడు కూడా. ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో ఆచార్యుడిగా పని చేశారు. హిందీలో ఎంఏ పట్టా పొందారు. తెలుగు హిందీ భాషల్లో పిహెచ్డి పట్టాలు కూడా సాధించారు. నందిగామ కె.వి.ఆర్ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు. ఏయూలో ఆచార్యుడిగా 29 మంది విద్యార్థులకు పీహెచ్డీ మార్గదర్శకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ చైర్మన్ గా, లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడిగా, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా చాలా రకాల పదవులు చేపట్టారు. పద్మ అవార్డులు కూడా దక్కించుకున్నారు. 1992లో అయితే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. అందుకే అన్ని ప్రభుత్వాలు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు ప్రాధాన్యమిస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు టిడిపిని వ్యతిరేకించిన లక్ష్మీప్రసాద్ కు పదవి రావడం మాత్రం విశేషమే.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆస్ట్రేలియాతో టెస్టు గద సమరం.. సఫారీ సైన్యంలో ఐపీఎల్ హీరోలు..!



ప్రతిష్ఠాత్మక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు సమయం దగ్గరపడుతోంది. ఇంకా 29 రోజులే ఉంది. టెస్టుల్లో వరల్డ్ కప్‌గా పేరొందిన ఈ పోరు కోసం ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఆసీస్ బోర్డు తమ రేసుగుర్రాలతో జాబితాను ప్రకటించింది. దక్షిణాఫ్రికా సెలెక్టర్లు సైతం తెంబ బవుమా సారథిగా తమ సైన్యాన్ని ఖరారు చేశారు. ఆసీస్ సవాల్‌ను కాచుకొనేందుకు 15 మందితో కూడిన బలమైన బృందాన్ని ఇంగ్లండ్ పంపనున్నారు.ఐపీఎల్ 18వ సీజన్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన సఫారీ ఆటగాళ్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ జట్టుకు ఎంపికయ్యారు. వికెట్ ముంబై ఇండియన్స్ ఓపెనర్‌గా అలరించిన రియాన్ రికెల్టన్ లక్నో తరఫున దంచి కొట్టిన ఎడెన్ మర్క్‌రమ్‌ఢిల్లీ క్యాపిటల్స్‌కు కొండంత ఆస్తిలా మారిన ట్రిస్టన్ స్టబ్స్ లకు టెస్టు గద టైటిల్ పోరు స్క్వాడ్‌లో చోటు దక్కింది.పంజాబ్ కింగ్స్ తరఫున అదరగొట్టిన ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్.. సీనియర్ పేసర్ లుంగి ఎంగిడి, రబడలతో సఫారీ పేస్ దళం పటిష్ఠంగా కనిపిస్తోంది. అయితే.. స్క్వాడ్‌లో చోటు ఆశించిన పేసర్ అన్రిచ్ నోర్జి, గెరాల్డ్ కొయెట్జీ, నండ్రే బర్గర్‌లకు మాత్రం చుక్కెదురైంది.దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ ఫైనల్ స్క్వాడ్ : తెంబ బవుమా(కెప్టెన్), డేవిడ్ బెడింగ్‌హమ్, కార్బిన్ బాష్, టోనీ డి జోర్జి, ఎడెన్ మర్క్‌రమ్, వియాన్ మల్డర్, డేన్ పీటర్సన్, రియాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కిలే వెర్రెన్నే. మార్కో యాన్సెన్, కేశవ్ మహరాజ్, సెనురన్ ముతుస్వామి, లుంగి ఎంగిడి, కగిసో రబడ.ఇంగ్లండ్‌లోని లార్డ్స్ వేదికగా జూన్ 11న డబ్ల్యూటీసీ ఫైనల్ మొదలవ్వనుంది. ఆస్ట్రేలియాకు ఇది రెండో ఫైనల్ కాగా.. సఫారీలకు మొదటిది. రెండేళ్ల క్రితం ఓవల్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియాకు షాకిచ్చి టెస్టు గదను తన్నుకుపోయిన ఆసీస్.. ఈసారి అదే వ్యూహంతో బవుమా బ్యాచ్‌కు చెక్ పెట్టాలని భావిస్తోంది.అయితే.. తొలి ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకునేందుకు సఫారీ సైన్యం సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవుతోంది. నిరుడు టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమితో కుంగిపోయిన దక్షిణాఫ్రికా సుదీర్ఘ ఫార్మాట్‌లో విజేతగా నిలవాలనే కసితో ఉంది. బలాబలాల పరంగా ఇరుజట్లు సమానంగా కనిపిస్తున్నా.. ఒత్తిడిని జయించిన వాళ్లనే విజయం వరించనుంది.

## అత్యధిక టెస్ట్ పరుగులు సాధించిన మొనగాళ్లలో కోహ్లీ! టెండూల్కర్, ద్రావిడ్ ల లిస్ట్ లో రన్ మెషిన్ నెంబర్ ఏంటో తెలుసా?

టెస్ట్ క్రికెట్‌లో 14 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణానికి ముగింపు పలికుతూ, భారత దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ మే 12 2025న తన టెస్ట్ రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. 2011లో వెస్టిండీస్ పర్యటనలో తన టెస్ట్ అరంగేట్రం చేసిన కోహ్లీ, 123 టెస్టులు ఆడి 210 ఇన్నింగ్స్‌లలో 46.85 సగటుతో మొత్తం 9,230 పరుగులు సాధించాడు. అందులో 68 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించి, భారత జట్టుకు ఎంతో సేవ చేశాడు. టెస్ట్ ఫార్మాట్‌లో ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లకు ఎదురెరిగి, ప్రతి ఖండంలోనూ అసాధారణ ప్రదర్శనతో పరుగులు చేసిన ఈ రన్‌మెషీన్, అత్యధిక టెస్ట్ పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో 19వ స్థానంలో నిలిచాడు. భారత ఆటగాళ్లలో సచిన్ టెండూల్కర్ (15,921), రాహుల్ ద్రవిడ్ (13,288), సునీల్ గవాస్కర్ (10,122) తరువాత అతనికే స్థానం లభించింది.కోహ్లీ తన టెస్ట్ కెరీర్ ప్రారంభంలో కొన్ని విఫల ప్రయోగాల తర్వాత 2014-15 ఆస్ట్రేలియా టూర్‌లో తనను తాను తిరిగి నిర్వచించుకున్నాడు. ఆ తర్వాతి కాలంలో ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా ఎదిగాడు. క్రికెట్‌లో ఉన్నత స్థాయిని చేరుకున్న కోహ్లీ, ఫిట్‌నెస్, ఆత్మవిశ్వాసం, ప్రతిఘటనలో శక్తి వంటి లక్షణాలతో కొత్త తరం క్రికెటర్లకు మార్గదర్శిగా నిలిచాడు. అతను సాధించిన 30 టెస్ట్ సెంచరీలు, ముఖ్యమైన సందర్భాల్లో విజయాన్ని భారత జట్టుకు అందించిన అసంఖ్యాక ఇన్నింగ్స్‌లు అతని వారసత్వాన్ని మరింత గొప్పదిగా నిలిపాయి. ముఖ్యంగా, ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్‌ల పర్యటనకు ముందు అతని రిటైర్మెంట్ ప్రకటన రావడం భారత క్రికెట్ అభిమానులకు భావోద్వేగ క్షణాన్ని కలిగించింది.ఇదే సమయంలో అతని దీర్ఘకాల జట్టు సహచరుడు రోహిత్ శర్మ కూడా టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడంతో, భారత క్రికెట్‌లో ఒక శకం ముగిసినట్టు భావిస్తున్నారు. విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడిని టీం ఇండియా ఇక తిరిగి చూడకపోవచ్చు, కానీ అతని సాధన, నిబద్ధత, ఆటతీరు ఎన్నటికీ అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలకడం కేవలం ఒక ఆటగాడి రిటైర్మెంట్ మాత్రమే కాదు. అది భారత క్రికెట్‌లో ఒక గొప్ప శకానికి ముగింపు. అతని నాయకత్వంలో భారత్ టెస్ట్ క్రికెట్‌లో అత్యున్నత శిఖరాలను అధిరోహించింది. ముఖ్యంగా విదేశీ పిచ్‌లపై భారత జట్టును పోటీకి తగిన స్థాయికి తీసుకెళ్లడంలో కోహ్లీ పాత్ర అమోఘం. అతని కెప్టెన్సీలో భారత్ 2018-19లో ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియాన్ జట్టుగా చరిత్ర సృష్టించింది. ఫిట్‌నెస్, ఆగ్రెషన్, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన కోహ్లీ, తన ఆట ద్వారా ఎంతోమంది యువ ఆటగాళ్లకు ఆదర్శంగా నిలిచాడు. అతని ప్రేరణతో వచ్చిన ఆటగాళ్లలో పలు మంది ఇప్పుడు భారత క్రికెట్‌ను ముందుకు నడిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కోహ్లీ రిటైర్మెంట్ భారత జట్టు కోసం ఒక గొప్ప లోటైనప్పటికీ, అతను నిర్మించిన పునాది మిగిల్చిన ప్రేరణ, భారత్‌ను టెస్ట్ క్రికెట్‌లో మరింత శక్తివంతమైన జట్టుగా నిలబెడతాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్.. జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా

సిడ్నీ: వచ్చే నెలలో లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్లేయర్లను ప్రకటించింది. బ్యాటర్ సామ్ కోన్‌స్టాస్‌కు స్థానం కల్పించారు. స్పిన్నర్ మాట్ కుహనేమాన్, సౌత్ ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్ బ్రెండన్ డగెట్ కూడా ట్రావెల్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది సభ్యులు ఉన్న బృందాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ టూర్‌కు ఆసీస్ వెళ్తుంది. అక్కడ జూన్, జూలై నెలల్లో మూడు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది.ఆస్ట్రేలియా జట్టుకు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడు. శ్రీలంకతో జరిగిన టూరులో కెప్టెన్సీ నుంచి దూరంగా ఉన్న అతను ఇప్పుడు మళ్లీ ఆ రోల్ పోషించనున్నాడు. తోటి టెస్టు క్రికెటర్లు జోష్ హేజిల్‌వుడ్, కెమరూన్ గ్రీన్ కూడా మళ్లీ జట్టులో కలవనున్నారు. అయితే తుది జట్టులో స్థానం కోసం గ్రీన్, బూ వెబ్‌స్టర్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది.ప్రస్తుతం హేజిల్‌వుడ్‌కు కాస్త భుజం నొప్పి ఉన్నా.. అతను ఫైనల్ వరకు కోలుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జూన్ 11వ తేదీన టెస్ట్ చాంపియన్షిప్ ఫైనల్ ప్రారంభంకానున్నది.




## అహ్మదాబాద్‌లో ఫైనల్.. ప్లే ఆఫ్స్ ఎక్కడంటే..?



ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరణకు అడ్డంకులు తొలగడం.. కొత్త షెడ్యూల్ ప్రకటించడంతో క్రీడా వినోదం కోసం అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మే 17 నుంచి లీగ్ కొనసాగుతుందని చెప్పిన బీసీసీఐ.. ప్లే ఆఫ్స్, ఫైనల్ వేదికల్ని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో టైటిల్ పోరుకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఫైనల్ ఒక్కటే కాదు క్వాలిఫయర్ 2 కూడా ఇక్కడే జరుగనుందని సమాచారం. వాతావరణ పరిస్థితులు, వర్ష సూచనను పరిగణనలోకి తీసుకొని ప్లే ఆఫ్స్ వేదికల్ని నిర్ణయించాలని బీసీసీఐ భావిస్తోందట. అందుకే.. జూన్ మొదటి వారం అహ్మదాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశం లేదట. సో.. అక్కడే నాకౌట్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు అధికారులు సన్నాహకాలు చేస్తున్నారని టాక్.తొలి రెండు ప్లే ఆఫ్స్‌లో.. ఒకటి ముంబైలోని వాంఖడేలో ఆడిస్తారనే సమాచారం ఉంది. కానీ, ఇప్పటికే ముంబైలో రెండు మూడుసార్లు వానలు పడ్డాయి. దాంతో, వాంఖడేలో ఆడిస్తే.. వర్షం కారణంగా మ్యాచ్‌లు రద్దయితే జట్లు కీలక పాయింట్లు కోల్పోవాల్సి వస్తుంది. అందుకే.. వర్ష సూచన లేని ఢిల్లీ, జైపూర్, లక్నో నగరాల్లో ప్లే ఆఫ్స్ నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గు చూపుతోంది.భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 18వ సీజన్ వారం వాయిదా పడింది. ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరిచండంతో.. లీగ్‌ను కొనసాగించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. అయితే? షెడ్యూల్‌లో మార్పులు చేయాల్సి వచ్చింది. మిగిలిన 17 లీగ్ మ్యాచులను ఆరు నగరాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ వేదికగా ఒక్క గేమ్ కూడా జరగడం లేదు.అందుకు కారణం ఏంటంటే.. సీఎస్కే, ఆరెంజ్ ఆర్మీలు.. సొంత ఇలాకాలో ఒకే ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, ఒక్క మ్యాచ్ కోసం బ్రాడ్‌కాస్టింగ్ పరికరాలను మోసుకెళ్లేందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. మొహాలి, ధర్మశాలలో మ్యాచ్‌లు జరిపేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవు. మే 17న 18వ సీజన్ పునఃప్రారంభం కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతాను ఢీ కొట్టనుంది.

## 2027లో రోహిత్, కోహ్లీ వరల్డ్‌కప్ ఆడరు: సునీల్ గవాస్కర్



న్యూఢిల్లీ: 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఆడేది డౌటే అని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తెలిపాడు. స్పోర్ట్స్ టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రోహిత్, కోహ్లీలు ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. టెస్టు, టీ20లకు రిటైర్ అయిన నేపథ్యంలో.. ఆ ఇద్దరూ 2027లో వన్డే వరల్డ్‌కప్ ఆడుతారన్న నమ్మకం లేదన్నారు. చాలా హుందాగా ఈ విషయాన్ని చెబుతున్నానని, వాళ్లు ఆ వరల్డ్‌కప్‌లో ఆడేది అనుమానమే అని, ఒకవేళ వాళ్లు సెంచరీల మీద సెంచరీలు చేస్తే .. ఆ దేవుడు కూడా వాళ్లను ఆపలేరని గవాస్కర్ అన్నాడు.ఆ ఇద్దరి వన్డే భవిష్యత్తు సెలెక్షన్ కమిటీ చేతుల్లో ఉంటుందన్నాడు. టెస్టులకు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడాన్ని గవాస్కర్ తప్పుపట్టలేదు. సెలెక్టర్లతో చర్చించిన తర్వాత ఆ ఇద్దరు ఆటగాళ్లు నిర్ణయం తీసుకుని ఉంటారని గవాస్కర్ పేర్కొన్నాడు. టెస్టులకు విరమణ ప్రకటించాలన్న నిర్ణయాన్ని.. వాళ్లకు వాళ్లే తీసుకోవడం మంచి పరిణామం అని, అనుకున్నట్లే జరిగిందన్నాడు.టెస్టులకు బుమ్రాను కెప్టెన్‌గా చేయాలన్న నిర్ణయాన్ని గవాస్కర్ సమర్థించాడు. మరో వ్యక్తిని కెప్టెన్‌గా చేస్తే బుమ్రాపై భారం పడే అవకాశం ఉందన్నాడు. వికెట్ల కోసం బుమ్రాకు ఎక్స్‌ట్రా ఓవర్లు వేయమంటారని, ఒకవేళ అతనే కెప్టెన్ అయితే, అతనికి కావాల్సిన సమయంలో రెస్ట్ తీసుకునే ఛాన్సు ఉంటుందన్నాడు.

## బృందావన్ ఆశ్రమంలో విరుష్క జంట

భారత్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ఆశ్రమానికి వెళ్లారు. తన భార్య, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌తో కలిసి ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రేమానంద్ గోవింద్ శరణ్ జీ మహరాజ్ స్వామిజీ వద్ద ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. విరుష్క దంపతులు బృందావన్ ఆశ్రమాన్ని సందర్శించడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ ఈ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ప్రేమానంద్ మహరాజ్ స్వామిజీ చెప్పిన ప్రవచనాలను ఆలకించారు.డ్యాషింగ్ బ్యాటర్, పరుగుల రారాజుగా పేరొందిన విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఉదయం ఇన్‌స్టా అకౌంట్‌లో ఓ భావోద్వేగపూరిత పోస్టును పెట్టాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున అరంగేట్రం చేసి 14 ఏళ్లు అవుతున్నట్లు కోహ్లీ తన పోస్టులో తెలిపాడు. టెస్టు ఫార్మాట్ తనకు ఎంతో నేర్పిందని, తనను పరీక్షించిందని, తతను తీర్చిదిద్దిందని, జీవితానికి కావాల్సిన ఎన్నో పాఠాలు నేర్పినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. తెలుపు రంగు దుస్తుల్లో ఆడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. టెస్టు ఫార్మాట్‌ను వీడడం సులువైన అంశం కాదు అని, కానీ సరైన సమయం అని, ఆ ఫార్మాట్ ఎంతో చేశానని, తనకు కూడా ఎంతో కలిసి వచ్చిందన్నారు.



# బియ్యాన్ని నానబెట్టి వండుతున్నారా?



బియ్యం మన రోజువారీ ఆహారంలో ప్రధాన భాగం. బియ్యాన్ని నానబెట్టి వండడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల పోషకాలు మెరుగుపడటమే కాకుండా, వంట సమయంలో సమయాన్ని కూడా తగ్గించవచ్చు. ఈ విధానం పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇక్కడ, బియ్యాన్ని నానబెట్టి వండడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను చూద్దాం. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: బియ్యంలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి, వీటిని శరీరం జీర్ణం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. బియ్యాన్ని నానబెట్టినప్పుడు, ఈ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు సాధారణ చక్కెరలుగా విచ్ఛిన్నమవుతాయి. దీనివల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ముఖ్యంగా మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2018లో 'జర్నల్ ఆఫ్ ఫుడ్ ఇంజనీరింగ్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయని కనుగొన్నారు. ంశ్రీబనీ ఖీవజీట "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " 2. పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది: బియ్యంలో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను, ముఖ్యంగా ఇనుము, జింక్ మరియు కాల్షియంను శరీరం గ్రహించడాన్ని నిరోధిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి, తద్వారా శరీరం ఈ పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించగలుగుతుంది. "చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" 3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ) తగ్గుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతాయో కొలిచే ఒక కొలమానం. తక్కువ ఉఎ కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారు నానబెట్టిన బియ్యాన్ని తీసుకోవడం మంచిది. 4. వంట సమయాన్ని తగ్గిస్తుంది: "బరువు తగ్గి స్లిమ్ గా కనిపించాలా? సూపర్ డ్రింక్.. వందశాతం రిజల్ట్!" బియ్యాన్ని నానబెట్టడం వల్ల అవి నీటిని గ్రహిస్తాయి, దీనివల్ల అవి త్వరగా ఉడుకుతాయి. ఇది సమయాన్ని మరియు శక్తిని ఆదా చేస్తుంది. ముఖ్యంగా బిజీగా ఉండే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 5. అక్రిలమైడ్ స్థాయిలను తగ్గిస్తుంది: అక్రిలమైడ్ అనేది అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని ఆహారాలలో ఏర్పడే ఒక రసాయనం. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇది ఆరోగ్యానికి హానికరం. బియ్యాన్ని నానబెట్టడం వల్ల అక్రిలమైడ్ స్థాయిలు తగ్గుతాయని కనుగొన్నారు. 6. అన్నం రుచిని మెరుగుపరుస్తుంది: ంటలవతీబితిబవఎవనిబి నానబెట్టిన బియ్యం వండిన తర్వాత మరింత మృదువుగా మరియు తేలికగా ఉంటాయి. ఇది అన్నం రుచిని కూడా మెరుగుపరుస్తుంది. బియ్యాన్ని ఎలా నానబెట్టాలి: బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. తగినంత నీటిలో బియ్యాన్ని వేసి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. సాధారణంగా, బియ్యాన్ని 30 నిమిషాల నుండి 2 గంటల వరకు నానబెట్టవచ్చు. కొన్ని రకాల బియ్యానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. నానబెట్టిన నీటిని వంపేసి, బియ్యాన్ని సాధారణంగా వండాలి. అయితే బియ్యాన్ని ఎక్కువసేపు నానబెడితే అందులోని కొన్ని పోషకాలు నీటిలో కరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి, సరైన సమయం పాటించడం ముఖ్యం. బియ్యాన్ని నానబెట్టడం అనేది ఒక సులభమైన ప్రక్రియ, కానీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి, మీ ఆహారంలో ఈ అలవాటును చేర్చుకోవడం మంచిది.

# చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?



ప్రస్తుతం జోమాటో, స్విగ్గీ లాంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత కూర్చున్న చోట నుంచే ఆహారం మనకు అందుబాటులోకి వచ్చేస్తోంది. కాలు కదిపే పనికూడా లేదు. రోజురోజుకు మాంసాహారం తినేవారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. శాఖాహారం అంటే చిన్నచూపుగా చూస్తున్నారు. స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవాలన్నా, చివరకు ఇంట్లో శుభకార్యం ఉన్నా మాంసాహారమే పెడుతున్నారు. కొంతవరకే బాగుంటుంది మాంసాహారం తినడం. ఎక్కువగా తిన్నా అనారోగ్యమే కలుగుతుంది. చికెన్ అయినా, మటన్ అయినా అందరూ లివర్ తింటుంటారు. దానివల్ల ఉపయోగాలు తెలుసుకుందాం. అత్యంత ధనిక ఆహారం మటన్ లివర్ ఐరన్‌కు అత్యంత ధనిక ఆహారం. రక్తహీనతను నివారించడానికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి ఎంతో అవసరం. విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో, నరాల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మటన్ లివర్ లో ఇది ఉంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యానికి, చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మటన్ లివర్‌లో విటమిన్ ఎతో పాటు, ఇతర కొవ్వు కరిగే విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ జింక్, కాపర్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు నిలయం. ఈ ఖనిజాలు ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో, శరీరంలోని వివిధ రసాయన ప్రక్రియలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " ఐరన్ అధికంగా ఉంటుంది ఐరన్ అధికంగా ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడే వారికి మటన్ లివర్ అద్భుతమైన ఆహారం. ఇందులో ఉండే విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. మటన్ లివర్‌లోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు, మరమ్మతుకు ఎంతో అవసరం. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మటన్ లివర్‌లో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకుని తినాలి. గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. మటన్ లివర్ ఎంత పోషకాల గని అయినా మితంగా తినడమే మంచిదని వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!

శీతాకాలంలో చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గిపోతుంది, ఇది కొంతమంది కోసం అసౌకర్యంగా అనిపిస్తుంది. చలిని తగ్గించడానికి, మనం మన ఆహారపు అలవాట్లను మార్చడమే కాకుండా, వేడి అనుభూతిని కలిగించే పానీయాలు తీసుకోవడం అనేకమందికి సహాయపడుతుంది. వేడి వేడి ఆహారం తీసుకుంటుంటారు. అంతే కాకుండా సూఫ్స్ తాగుతారు. అయితే భారతదేశంలో శీతాకాలంలో కొన్ని ప్రత్యేకమైన మద్యం రకాల ప్రాచుర్యం పొందాయి. ఇవి చలి తగ్గించి శరీర ఉష్ణోగ్రత పెంచే లక్షణాలు కలిగిఉంటాయి. కానీ అధికంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తించుకొండి.. భారతదేశంలో చలికాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో ఓల్డ్ మాంక్ ఒకటి. ఇది ముదురు రంగులో ఉండే రమ్, దీనిని చాలా మంది నేరుగా లేదా కొద్దిగా వేడి నీటితో కలుపుకొని తాగుతారు. ఇది శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, చలికి సంబంధించిన జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది అని నమ్ముతారు. దీని సువాసన, తక్కువ ధర కారణంగా ఇది చాలా మందికి ఇష్టమైన పానీయంగా మారింది.మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!2. బ్రాందీబ్రాందీ కూడా చలికాలంలో వెచ్చగా ఉండటానికి ఒక మంచి ఎంపిక. ఇది వైన్ నుండి స్వేదనం చేయబడిన ఒక రకమైన మద్యం. దీనిని సాధారణంగా స్నిఫ్టర్ గ్లాసులో వేడి చేసి తాగుతారు. బ్రాందీ శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.3. విస్కీ విస్కీ ప్రపంచవ్యాప్తంగా చలికాలంలో తాగే ఒక ప్రసిద్ధ పానీయం. భారతదేశంలో కూడా ఇది చాలా ప్రాచుర్యం పొందింది. సింగిల్ మాల్ట్, బ్లాండెడ్ విస్కీ వంటి అనేక రకాల విస్కీలు అందుబాటులో ఉన్నాయి. వీటిని నేరుగా లేదా సోడా, నీటితో కలుపుకొని తాగుతారు. చలిని తట్టుకోవడానికి విస్కీ ఒక ఉత్తమమైన ఎంపిక.4. వైన్ రెడ్ వైన్ చలికాలంలో తాగడానికి ఒక అద్భుతమైన పానీయం. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రెడ్ వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి.మైగ్రేన్ తలనొప్పితో ఇబ్బంది పడుతున్నారా? ఇలా ట్రై చేస్తే చాలు!5. ఫెన్నీ ఫెన్నీ గోవాలో తయారయ్యే ఒక ప్రత్యేకమైన మద్యం. ఇది జీడిపప్పు లేదా కొబ్బరి నుండి తయారు చేస్తారు. చలికాలంలో గోవాను సందర్శించేవారికి ఇది ఒక తప్పనిసరిగా తాగవలసిన పానీయం.6. హాట్ టాడీ హాట్ టాడీ అనేది విస్కీ, తేనె, నిమ్మరసం, వేడి నీటితో తయారు చేసిన ఒక సాంప్రదాయ పానీయం. ఇది చలికి సంబంధించిన లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి ఒక అద్భుతమైన మార్గం.మసాలా వైన్ అనేది సుగంధ ద్రవ్యాలు, పండ్లతో వేడి చేసిన రెడ్ వైన్. ఇది యూరోప్‌లో చలికాలంలో చాలా ప్రసిద్ధి చెందిన పానీయం. భారతదేశంలో కూడా దీని ప్రాచుర్యం పెరుగుతోంది.ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ముఖ్య గమనిక:మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. మితంగా మద్యం సేవించండి. గర్భిణీ స్త్రీలు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మద్యం సేవించకూడదు. డ్రైవింగ్ చేసే ముందు మద్యం సేవించకూడదు.










# బ్రేక్ ఫాస్ట్ లో పూరీ, వడ, గారెలు.. ఇలా ఆయిల్ ఫుడ్స్ తింటున్నారా? డేంజర్!

చాలామంది ఉదయం పూట రకరకాల అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అయితే ఉదయం అల్పాహారం తీసుకునేవారు ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని తీసుకోవడం మంచిది. మన శరీరానికి కావలసిన పోషకాలను ఇచ్చేది. మన శరీర బరువు పెరగకుండా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చేది అయిన ఆహారాన్ని మాత్రమే అల్పాహారంగా తీసుకోవాలి. ఉదయం అల్పాహారంలో ఇవి తినొద్దు మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్లు, విటమిన్లు, పీచు పదార్థాలు, క్యాల్షియం తదితర అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. అయితే ఈ విషయంలో చాలామంది శ్రద్ధ పెట్టడం లేదు. ఏది పడితే అది తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఉదయం అల్పాహారంలో ఏది పడితే అది తినడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా బయట నుంచి తీసుకువచ్చిన అల్పాహారాన్ని తినడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. "ఆర్థిక సంస్కర్త మన్మోహన్ ఆస్తులు, అప్పుల లెక్కలు..!!" ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్ తింటే డేంజర్ చాలామంది తమ బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. పూరి, వడ, బోండా ఇలా ఎక్కువ నూనెలో తయారు చేసిన వాటిని అల్పాహారంగా తింటూ ఉంటారు. ఉదయం పూట ఆయిల్ ఫుడ్స్ ని ఎక్కువగా తినడం వల్ల మన శరీర మెటబాలిజం తగ్గిపోతుంది. అంతేకాదు అది మన శరీరం పైన చాలా దారుణంగా పనిచేస్తుంది. బయట ఆయిల్ ఫుడ్స్ తినొద్దు .. రీజన్ ఇదే ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తినేవారిలో శరీరం పనితీరు మందగిస్తుంది. బద్ధకంగా అనిపిస్తుంది. శరీరం హెవీగా అనిపించడం మాత్రమే కాకుండా ఏ పని చేయాలన్నా ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక ఆయిల్ ఫుడ్స్ తినేవాళ్లు బయట ఫుడ్స్ తినడం మరింత డేంజర్. ఎందుకంటే బయట పూరి, బోండా, వడ తయారు చేసే ఆయిల్ ఒకసారి వాడిన తర్వాత పదే పదే ఉపయోగిస్తారు. అనేక జబ్బులు వచ్చే ఛాన్స్ అటువంటి నూనెలతో చేసిన ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల హార్ట్ ఎటాక్స్, ఫ్యాటీ లివర్ సమస్య, షుగర్, క్యాన్సర్ వంటి అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆయిల్ ఫుడ్స్ బయట తినడం అస్సలు మంచిది కాదు. ఇక బ్రేక్ ఫాస్ట్ లో తినడం ఏమాత్రం సూచించదగింది కాదు. "మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు ప్లేస్, టైమ్ ఫిక్స్-కేంద్ర హోంశాఖ ప్రకటన..! " బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త అప్పుడప్పుడు పూరి, బోండా, వడా లాంటివి తినవచ్చు, కానీ వాటిని ఇంట్లోనే ఫ్రెష్ ఆయిల్ తో తయారు చేసుకుని తింటే మంచిది. అలా కాకుండా బయట ఇష్టారాజ్యంగా తింటే మాత్రం ఖచ్చితంగా ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. కనుక బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త.



# క్యాలీఫ్లవర్ తో ఆరోగ్య ప్రయోజనాలు కోకొల్లలు, తెలిస్తే వదిలిపెట్టరు!

నిజ జీవితంలో మనం తినే ఆకుకూరలు, కూరగాయలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అలా ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే వాటిలో క్యాలీఫ్లవర్ కూడా ఒకటి. ముఖ్యంగా ఈ శీతాకాలంలో వచ్చే క్యాలీఫ్లవర్ మన శరీరానికి కావలసిన బోలెడన్ని పోషకాలను ఇస్తుంది. మరి క్యాలీఫ్లవర్ తింటే ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.క్యాలీఫ్లవర్ లో ఫుల్ పోషకాలుక్యాలీఫ్లవర్ లో విటమిన్ సి, విటమిన్ బీ6, విటమిన్ కే, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, ఫైబర్ తో పాటు మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటాయి. క్యాలీఫ్లవర్ ను ప్రతిరోజు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. క్యాలీఫ్లవర్ లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!క్యాలీఫ్లవర్ తో బీపీకి చెక్క్యాలీఫ్లవర్ లో ఉండే ఆరోగ్యకరమైన మూలకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఫలితంగా మన గుండె ఆరోగ్యానికి కూడా మంచి జరుగుతుంది. బీపీ కంట్రోల్ లోకి వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల బరువు కూడా అదుపులోకి వస్తుంది. క్యాలీఫ్లవర్ మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.క్యాలీఫ్లవర్ తో టాక్సిన్స్ బయటకుక్యాలీఫ్లవర్ లో ఉండే ఫైబర్ మన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరగడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలోని టాక్సిన్స్ సులభంగా బయటకు పంపడానికి క్యాలీఫ్లవర్ దోహదం చేస్తుంది. క్యాలీఫ్లవర్ లో ఉండే సల్ఫర్ నైట్రేట్లు, యాంటీ ఆక్సిడేట్లు, గ్లూకోసినోలేట్స్ మన శరీరంలో అన్ని టాక్సిన్స్ ను బయటకు పంపడంలో కీలకంగా పనిచేస్తాయి. సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాల నుండి క్యాలీఫ్లవర్ మన చర్మాన్ని రక్షిస్తుంది.క్యాలీఫ్లవర్ తో బరువుకు చెక్క్యాలీఫ్లవర్ లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి.



# సినిమా



## ఆయనతో అదిరిపోయే సినిమా చేస్తా



ప్రస్తుతం టాలీవుడ్ లో మల్టీస్టారర్ల ట్రెండ్ నడుస్తోంది. ఏదైనా సినిమా గురించి ఆడియన్స్ మాట్లాడుకోవాలంటే సంథింగ్ స్పెషల్ ఉండాలి. అలాంటిది ఇండస్ట్రీలో ఏదైనా మల్టీస్టారర్ వస్తుందంటే దానికి అన్నింటికంటే ఇంకాస్త ఎక్కువ క్రేజ్ ఉంటుంది. ఆ క్రేజ్ కు కాస్త మంచి కంటెంట్ తోడైతే ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయం. అలనాటి కాలంలో ఎన్టీఆర్, ఏఎన్నార్ కలిసి దేవుడు చేసిన మనుషులు చేశారు. ఆ తర్వాత కృష్ణ- శోభన్ బాబు కలిసి ఎన్నో సినిమాలు చేశారు. కానీ ఆ తర్వాత జనరేషన్ లో వచ్చిన స్టార్లు మల్టీస్టారర్ సినిమాలు కాస్త తక్కువే చేశారు. 2013లో వెంకటేష్ సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాను మహేష్ బాబుతో కలిసి చేసి ఈ మల్టీస్టారర్ ట్రెండ్ ను మొదలుపెట్టాడు. ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకీ తర్వాత పవన్ కళ్యాణ్ తో కలిసి గోపాల గోపాల చేశాడు. ఆ తర్వాత కూడా వెంకీ పలువురితో కలిసి మల్టీస్టారర్లు చేశాడు.

ఇప్పుడు త్వరలో వెంకీ ఓ యంగ్ హీరోతో కలిసి సినిమా చేస్తున్నట్టు సమాచారం. అయితే ఆ యంగ్ హీరో ఎవరో కాదు, టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు. రీసెంట్ గా సింగిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శ్రీవిష్ణు వెంకటేష్ కు వీరాభిమాని అనే విషయం తెలిసిందే. సింగిల్ సినిమా ప్రమోషన్స్ లో శ్రీ విష్ణు ఓ ఇంటర్వ్యూలో వెంకీతో తాను తప్పకుండా సినిమా చేస్తానని చెప్పాడు. రామ్ అబ్బరాజు మైత్రీ బ్యానర్ లో ఓ సినిమా చేయడానికి కథను రెడీ చేస్తున్నాడని, ఫస్టాఫ్ ఆల్రెడీ అయిపోయిందని, కథ పూర్తయ్యాక ఆయన్ని అప్రోచ్ అవుతామని, ఆయనకు కథ చెప్తే తప్పకుండా సినిమా చేస్తారనే నమ్మకం తనకుందని, అన్నీ కుదిరితే ఆ సినిమాను వెంకీతో చేస్తానని, ఒకవేళ ఆ సినిమా కాకపోయినా మరో సినిమా అయినా చేస్తానని, ఒక ఫ్యాన్ గా ఆయన్ని ఎలా చూడాలో తనకు బాగా తెలుసని, తమ కాంబోలో వచ్చే సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని శ్రీవిష్ణు వెల్లడించాడు.

## నందమూరి 4వ తరం ఎన్టీఆర్.. లాంచ్ లో ఎమోషనల్ మూమెంట్!



తెలుగు సినీ చరిత్రలో ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో సర్ ప్రైజ్ రాబోతోంది. ఇప్పుడు నాలుగో తరం నందమూరి వారసుడి ఎంట్రీని చూడబోతున్నాం. నందమూరి హరికృష్ణ కుమారుడు, జానకీరామ్ తనయుడు ఎన్టీఆర్ ఇప్పుడు హీరోగా తెరపైకి రానున్నాడు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఈ చిత్రానికి గ్రాండ్‌గా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి కుటుంబం అంతా తరలివచ్చారు. నారా భువనేశ్వరి క్లాప్ కొట్టగా, నందమూరి మోహనకృష్ణ మొదటి షాట్‌కు దర్శకత్వం వహించారు. బాలకృష్ణ సతీమణి వసుంధర, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి కుటుంబ సభ్యులు ఇలా పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ అట్టహాస వేడుకలో కొత్త ఎన్టీఆర్ చెప్పిన మాటలు అందరి హృదయాల్ని తాకాయి. తన తొలి సినిమాలో మొదటి అడుగుపెడుతున్న సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ, "మా ముత్తాత నందమూరి తారకరామారావు గారు, ఆయన పక్కనే నిలబడి చూసే మా తాత హరికృష్ణ గారు, అలాగే మా నాన్న జానకీరామ్ గారి ఆశీస్సులు ఎప్పటికీ నాతో ఉంటాయనే నమ్మకం నాలో ఉంది" అని అన్నారు. ఈ మాటలు వినగానే అక్కడి వారందరికీ ఓ భావోద్వేగం వెల్లివచ్చింది. మూడు తరాల వారసత్వాన్ని కళ్లముందు నిలిపినట్టయింది. అంతేకాదు, "ఈరోజు మా తాతలు, అమ్మమ్మలు, బాబాయిలు, మొత్తం కుటుంబం నన్ను ప్రోత్సహిస్తూ నాకు సపోర్ట్ ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. నేను వేయబోయే ప్రతి అడుగుకూ వాళ్ల ఎంకరేజ్మెంట్ తోడై ఉంటుంది. ఇది నాకు చాలా స్పెషల్ మూమెంట్" అంటూ భావోద్వేగంగా తెలిపారు. ఈ స్పష్టమైన అభిప్రాయాలు చూసి, ఈ తరం ఎన్టీఆర్‌లోనూ తన కుటుంబ విలువలు, సినీ గౌరవం పట్ల నిబద్ధత కనపడుతోంది. ఒశ్రీబనీఎన్టీఆర్ మొదటి సినిమాను ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి రూపొందిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి, రచయిత సాయిమాధవ్ బుర్రా వంటి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ ఈ సినిమాకు బలంగా నిలుస్తోంది. నాలుగో తరం ఎన్టీఆర్ తొలి అడుగుతోనే తనదైన గుర్తింపు తెచ్చుకుంటాడా అనే ఆసక్తి తెలుగు ప్రేక్షకులలో ఇప్పటికే మొదలైంది. మరి ఈ కుర్రాడు భవిష్యత్తులో ఇంకా ఎలాంటి సర్ ప్రైజ్ లు ఇస్తాడో చూడాలి.

## ఆ భామలిద్దరిలాగే మామ్ లు అంతే క్రేజ్!

హీరోయిన్లతో పాటు వాళ్ల తల్లులు కూడా అప్పుడప్పుడు అన్ సెట్స్ లో కనిపిస్తుంటారు. కొంత మంది మామ్ లు అయితే కుమార్తెలను విడిచి ఉండరు. కుమార్తెలు అంటిపెట్టుకునే షూటింగ్ అయ్యేంత వరకూ ఉంటా రు. హీరోయిన్ కు కల్పించే సౌకర్యాలే తల్లులకు కూడా నిర్మాతలు కల్పిస్తుంటారు. ఒక్క పారితో షికం అంటే ఇవ్వరు తప్ప మిగతా సౌకర్యాల్లో ఎలాంటి మార్పులుండవ్. హీరోయిన్ గా స్టార్ స్టేటస్ వచ్చిన తర్వాత ఇవన్నీ ఉంటాయి. ఇదంతా తెర వెనుక జరుగుతుంది కాబట్టి అమ్మలు అంతగా హైలైట్ అవ్వరు. కానీ నేషనల్ క్రష్ రష్మికా మందన్నా...కిసిక్ బ్యూటీ శ్రీలీల మామ్ లు మాత్రం తెర ముందు కూడా హైలైట్ అవుతుంటారు. క్రేజీ మామ్స్ గా వీళ్లిద్దరికీ మంచి గుర్తింపు ఉంది. రష్మిక కన్నడిగా. కానీ రష్మిక తల్లి కుమార్తెతో పాటు షూటింగ్ లకు హాజరు కారు. కానీ సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు మాత్రం వైరల్ అవుతుంటాయి. రష్మిక ఫ్యామిలీతో దిగిన ఫోటోలను ముఖ్యంగా మామ్ తో దిగిన ఫోటోలు హైలైట్ అవు తుంటాయి. అందుకు కారణం లేకపోలేదు. రష్మిక అచ్చంగా అమ్మ పోలికలతోనే ఉంటుంది. అమ్మ నోట్లో నుంచి ఊడిప డినట్లే ఉంటుంది. దీంతో రష్మిక మామ్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమె పేరు సుమన మందన్నా. రష్మిక మామ్ ను మించి ఈ మధ్య కాలంలో హైలైట్ అవుతున్నారు శ్రీలీల తల్లి స్వర్ణలత. గైనకాలిస్ట్ ఈమె బెంగుళూరులో ఫేమస్. సొంత ఆసుపత్రి ఉండటం సహా కన్నడ సెలబ్రిటీలతో స్వర్ణ లతకు మంచి పరిచయాలు, స్నేహాలున్నాయి. అప్పుడప్పుడు శ్రీలీలతో కలిసి సినిమా ఈవెంట్లకు హాజర వుతుంటారు. కుమార్తె చేసిన అల్లరి వీడియోల్లో కూడా స్వర్ణలత కనిపిస్తుంటారు. అలా శ్రీలీ మామ్ కి సోషల్ మీడియాలో క్రేజీగా మారారు. సాధారణంగా హీరోయిన్ల తల్లులను ఎవరూ గుర్తు పట్టలేరు. కానీ రష్మిక- శ్రీలీల మామ్స్ ని మాత్రం ఎవరైనా ఇట్టే గుర్తు పడతారు.



## చరణ్, తారక్ 'నాటు నాటు'.. బాలయ్య, చిరు చేస్తే..

దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన బ్లాక్ బస్టర్, గ్లోబల్ హిట్ ఆర్ఆర్ఆర్ మూవీలోని నాటు నాటు సాంగ్ ఎలాంటి సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులను, మ్యూజిక్ లవర్స్ ను కట్టిపడేసింది. ఏకంగా ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు అందుకుని తెలుగు సినిమా ఖ్యాతిని చాటి చెప్పింది. ఇప్పటికే నాటు నాటు పాట ఎవర్ గ్రీనే అని చెప్పాలి. ఎప్పుడు విన్నా అదే జోష్.. అదే ఊపు.. అలాంటి క్రేజ్ ఆ సాంగ్ సొంతం. స్టార్ హీరోలు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ వేసిన స్టెప్పులు అదుర్స్. ప్రతీ ఒక్క స్టెప్ కూడా నెవ్వర్ బిఫోర్ అనే చెప్పాలి. అప్పుడు ఆ సాంగ్ కోసం సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. అందుకు కారణం జూనియర్ ఎన్టీఆర్ కామెంట్స్. రీసెంట్ గా లండన్ లోని ప్రతిష్ఠాత్మక రాయల్ ఆల్బర్ట్ హాల్ లో ఆర్ఆర్ఆర్ లైవ్ కాన్సర్ట్ జరిగిన విషయం తెలిసిందే. రాయల్ ఫిల్ హార్మోనిక్ కాన్సర్ట్ ఆర్కెస్ట్రాతో కలిసి మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి తన ప్రదర్శనతో అక్కడికి వచ్చిన అతిథులను మంత్రముగ్ధుల్ని చేశారు. అయితే ఆ ఈవెంట్ కు హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి హాజరయ్యారు. ఆ సమయంలో నాటు నాటు గురించి మాట్లాడారు. ఆ సాంగ్ లో తన బెస్ట్ ఫ్రెండ్ రామ్ చరణ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ తాను మర్చిపోలేనని తెలిపారు. ఆస్కార్ అవార్డును గెలుచుకున్న రోజు బాధ, కష్టం అన్నీ మర్చిపోయామని తెలిపారు. ఆ తర్వాత చిరంజీవి, బాలయ్య గురించి ప్రస్తావించారు ఎన్టీఆర్. చిరంజీవి ఎంత గొప్ప డ్యాన్సరో మనందరికీ తెలుసని అన్నారు. ఆ తర్వాత తన బాబాయ్ బాలకృష్ణ కూడా మంచి డ్యాన్సర్ అని తెలిపారు. వీళ్లిద్దరూ కలిసి నాటు నాటు పాటకు డ్యాన్స్ వేస్తే అది ఒక మంచి జ్ఞాపకంగా చరిత్రలో మిగిలిపోతుందని తారక్ తెలిపారు.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**